

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios



www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666



సంపుటి : 23 | సంచిక : 257 | ది. 19-12-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# ఎంపీల డుమ్మాపై ఆగ్రహం

## స్వపక్షంలో విపక్షం.. బీజేపీ హైకమాండ్ గరంగరం, కేవలం 48 గంటలు గడువు




**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ఎంపీలు ఎంత చెప్పినా మారడం లేదా? వారి కారణంగా మోదీ సర్కార్‌కు టెన్షన్ పట్టుకుందా? కీలకమైన బిల్లు నేపథ్యంలో విప్ జారీ చేసినా, ఎంపీలు ఎందుకు డుమ్మా కొట్టారు? స్వపక్షంలోనే విపక్షం తయారైందా? ఎంపీలపై బీజేపీ హైకమాండ్ ఎందుకు ఆగ్రహం వ్యక్తం చేసింది? మోదీ-అమిత్ షా ద్వయం ఆలోచన ఏంటి? బీజేపీలో మోదీ హవా క్రమంగా తగ్గుతున్నట్టు కనిపిస్తోంది. ఛరిష్మా కలిగిన నేతలను వెతికే పనిలో పడినట్టు తెలుస్తోంది. రాబోయే ఎన్నికల్లో పాతవారిని పక్కనపెట్టి కొత్తవారికి ఛాన్స్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోందట. ఇందుకు కారణాలు అనేకమని చెబుతున్నాయి పార్టీ వర్గాలు. రీసెంట్‌గా వన్ నేషన్- వన్ ఎలక్షన్ బిల్లు నేపథ్యమే దీనికి కారణమని తెలుస్తోంది. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు వాడివేడిగా జరుగుతున్నాయి. కీలక బిల్లుల విషయంలో పార్టీ ఎంపీలు కచ్చితంగా సభకు రావాల్సిందేనని విప్ జారీ చేసింది బీజేపీ. అయినా ఎంపీల వైఖరి మారలేదు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు మంగళవారం లోక్‌సభకు వచ్చింది. బిల్లు పెట్టడానికి ముందు సభలో చిన్నపాటి చర్చ జరిగింది. ఆ తర్వాత బిల్లు సంబంధించి ఓటింగ్ ప్రవేశపెట్టారు న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్. వన్ నేషన్-వన్ ఎలక్షన్ కు బిల్లుకు సంబంధించి సభలో మూడింట రెండొంతుల మెజార్టీ రావాల్సివుంది. లేకుంటే బిల్లు వీగిపోయినట్టేనని ప్రతిపక్షం కాంగ్రెస్ మొదటి నుంచి చెబుతున్నమాట. బిల్లుకు మద్దతుగా 269 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. ఈ లెక్కన ఆ బిల్లును వీగిపోయినట్టే. కానీ బిల్లు పాసైందని లోక్‌సభ ఓకే చేయడం, ఆపై జేపీసీ పంపడం జరిగిపోయింది. వన్ నేషన్ %-% వన్ ఎలక్షన్ బిల్లు విషయంలో మోదీ సర్కార్‌కు తగిలిన తొలి దెబ్బ. ఎందుకంటే ఈ బిల్లు పాస్ కావాలంటే కనీసం 360 మంది ఎంపీల మద్దతు తప్పనిసరి. రేపటి రోజు జేపీసీలో సంప్రదింపుల తర్వాత బిల్లు పెట్టినా వీగిపోవడం ఖాయమనే చర్చ ఢిల్లీ సర్కిల్స్‌లో జోరుగా సాగుతోంది. పరిస్థితి గమనించిన మోదీ సర్కార్, లోక్‌సభకు పార్టీకి చెందిన ఎంతమంది ఎంపీలు హాజరయ్యారు అనేదానిపై లెక్క తీశారు. ఓటింగ్ సమయంలో దాదాపు 20 మంది బీజేపీ ఎంపీలు లేరని తేలింది. వారిలో పలువురు కేంద్రమంత్రులు ఉన్నారు. గిరిరాజ్‌సింగ్, నితిన్ గడ్కరీ, జ్యోతిరాదిత్య సింధియా, సీఆర్ పాటిల్, శంతను ఠాకూర్, జగదాంబికా పాల్, బీవై రాఘవేంద్ర, విజయ్ బాఘేల్, ఉదయ్‌రాజే భోంసాలే, జగన్నాథ్ సర్కార్, జయంత్‌కుమార్ రాయ్, సోమన్న, చింతామణి మహారాజ్ సభలో లేరని తేలింది. దీనిపై బీజేపీ హైకమాండ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఆయా నేతలతో గతరాత్రి గట్టిగా మాట్లాడినట్టు సమాచారం. ఇదిలావుండగా వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లులకు సంబంధించి 48 గంటల్లోపు జేపీసీ ఏర్పాటు చేయకపోతే ఆ బిల్లు వీగిపోవడం ఖాయమనే చర్చ సాగుతోంది. బిల్లు ఇప్పుడు వీగిపోతే వచ్చే సెషన్‌లో ప్రవేశ పెట్టాలంటున్నాయి పార్లమెంట్ వర్గాలు. మరో రెండురోజుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# ఆంధ్రప్రదేశ్ ప్రజల దాహం తీర్చే అమృతధార కురిపిద్దాం

- గత ప్రభుత్వంలో చేసిన జల్ జీవన్ మిషన్ పనులన్నీ నిరుపయోగం
- కేరళ రూ. 45 వేల కోట్లు కోరితే, ఆంధ్రప్రదేశ్ రూ.26 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపింది
- గత పాలకుల తప్పిదాలతో పథకం అస్తవ్యస్తం
- పైపులు, బోర్లు వేసి పథకం ఆలోచనకు తూట్లు పొడిచారు
- ఇటీవల కేంద్ర మంత్రివర్యులను రూ.70 వేల కోట్లు కావాలని కోరాం
- సమగ్ర డీపీఆర్ తయారీ చేసి అందిస్తే పథకం గడువు పెంచేందుకు కేంద్రం సుముఖం
- జిల్లా యూనిట్ గా శాశ్వతంగా మంచినీటి వెతలు తీర్చేలా ప్రణాళిక తయారు చేయండి
- మానవతా దృక్పథంతో ప్రజల కోసం సమష్టిగా పనిచేద్దాం

**ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి కె. పవన్ కళ్యాణ్**





**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** జల్ జీవన్ మిషన్ పనుల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని,ఇప్పుడున్న నీటి వనరులకు కొత్తరూపు తీసుకురావడంతో పాటు కొత్త నీటి వనరులను సృష్టించుకోవడం అవసరమని, నీటి నిర్వహణ, సరఫరా విషయంలోనూ పటిష్టమైన ప్రణాళిక ఉండాలని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సూచించారు. జల్ జీవన్ మిషన్ అమలు పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను లెమన్ ట్రీ హెూటల్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి కె. పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే బృహత్తర ప్రణాళికతో అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. జల్ జీవన్ మిషన్ పనులకు ఎలా మొదలుపెట్టాలి... ఎలా ముందుకు తీసుకెళ్లాలి... పటిష్టంగా ఎలా పూర్తి చేయాలనే విషయాలను అధికార యంత్రాంగం సమన్వయం చేసుకొని పనిచేయాలని, కేవలం పనులు చేసి వదిలేయడం కాకుండా, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు (గ్రీవెన్స్) కోసం కూడా ప్రత్యేక సమయాన్ని కేటాయించాలన్నారు. గ్రామీణ ప్రాం తాల్లో నివసించే ప్రజల తాగునీటి అవసరాలను గుర్తించి ముందుకు వెళ్లాలి. జల్ జీవన్ పనులన్నీ ప్రజలకు ఫలాలు అందించాల్సిన తరుణంలో వారి సూచనలకు పెద్దపీట వేయాలి. జన వనరుల లభ్యత, వాటి నుంచి పొందాల్సిన ప్రయోజనం, ఇతర అంశాలను నిశీతంగా పరిశీలించి శాశ్వతంగా ఫలితాలు అందేలా జల్ జీవన్ మిషన్ పనులను మొదలుపెట్టాలన్నారు.

**ఇప్పటికీ తాగు నీటి కోసం బతుకువెతలు తప్పడం లేదు..** స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రజలకు తాగు నీటిని అందించేందుకు లక్షల కోట్లను ఖర్చు చేసిందన్నారు.. ప్రతి మనిషికి స్వచ్ఛమైన తాగు నీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత, ప్రతి మనిషి సగటున 55 లీటర్ల మంచినీరు అందించాలనే ఉన్నత లక్ష్యంతో 2019లో జల్ జీవన్ మిషన్ పథకం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షల మేరకు మొదలైందన్నారు.. 2008లో ఆదిలాబాద్ తండాల్లో తిరుగుతున్నపుడు చూపులేని ఓ వృద్ధురాలు కాస్త నీళ్లిప్పించయ్యా.. అన్న మాట నాకెప్పుడూ తల్చుకున్నా కళ్లలో గిర్రున నీళ్లు తిరిగేలా చేస్తాయన్నారు. నా శాఖల్లో అత్యంత కీలకమైంది.. నాకు ఇష్టమైంది గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి అందించే కీలక బాధ్యత, స్వచ్ఛమైన తాగునీరు అందితే ప్రజల సంతోషం అంతాఇంతా కాదని, వారికి స్వచ్ఛమైన నీరు అందితే చాలావరకు ఇతర సమస్యలు తొలగిపోతాయన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉండటానికి మంచినీరు అందడం అనేది ప్రదానమన్నారు.

**కేరళ కంటే తక్కవగా ప్రతిపాదనలు..** నేను వ్యక్తిగతంగా చాలాసార్లు జల్ జీవన్ మిషన్ పనుల గురించి సమీక్ష చేశాను, ఇంతటి కీలకమైన పథకం, ప్రజలందరికీ మేలు చేసే ఈ పథకం తీరుతెన్నులను, జరిగిన పనులను తెలుసుకున్నానన్నారు. కానీ అనుకున్నంత విజయవంతంగా పనులు జరిగలేదన్నారు. 2019లో జల్ జీవన్ మిషన్ పథకం ప్రారంభించే ముందు ప్రతి రాష్ట్రం తాగు నీటి అవసరాలకు సంబంధించి, ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించేందుకు ఎంత మేర నిధులు అవసరం అవుతాయని కేంద్రం రాష్ట్రాలను అడిగినపుడు ఉత్తర ప్రదేశ్ రూ. 1.50 లక్షల కోట్లు, మధ్యప్రదేశ్ రూ. 83 వేల కోట్లు, గుజరాత్ రూ. 32 వేల కోట్లు, కేరళ రూ. 45 వేల కోట్లు అడిగిందన్నారు. కేరళ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కంటే చాలా చిన్న రాష్ట్రం, అయినప్పటికీ వారు భవిష్యత్తు అవసరాలు, ప్రజలకు అందించాల్సిన పూర్తి తాగు నీటి పనులు కావాలంటే నిధులు ఎక్కువ అవసరం అనే కోణం ఆలోచించి అంత మొత్తం అడిగారన్నారు. గత ప్రభుత్వ పాలకులు మాత్రం ఆంధ్రప్రదేశ్ కు కేవలం రూ. 26 వేల కోట్లు చాలు అన్నట్లుగా ప్రతిపాదనలు పంపారన్నారు. దీంతో కేంద్రం మొదటి దశలో రూ. 4,787 కోట్ల పనులు మంజూరు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో కచ్చితంగా రాష్ట్ర వాటాగా మ్యాచింగ్ గ్రాంటు కేటాయించాలనే నిబంధన ఉంటుందన్నారు. జల్ జీవన్ మిషన్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన మ్యాచింగ్ గ్రాంటు కూడా విడుదల చేయకపోవడంతో కేంద్రం ఇచ్చిన నిధులను కూడా సద్వినియోగం చేసుకోలేకపోయామన్నారు.

**పథకం ఆశయాలకు తూట్లు పొడిచి బోర్ వెల్స్ కు అనుసంధానం..** జల్ జీవన్ మిషన్ పనుల్లో శాశ్వత నీటి వనరుల మీద దృష్టి సారించడం అనేది కీలకం. నేను ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమైనప్పుడు కూడా గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకంలో సమీపంలోని రిజర్వాయర్లు, ఇతర అతి పెద్ద నీటి వనరుల నుంచి నీటిని గ్రామాలకు ఇవ్వాల్సింది పోయి భూగర్భ జలాలను బోర్ల ద్వారా అందించే ఏర్పాట్లు చేసిందన్నారు. భూగర్భ జలాలను పెపొందించేందుకు ఈ పథకం అధిక ప్రాధాన్యం ఇస్తే, గత ప్రభుత్వం మాత్రం రిజర్వాయర్లు, నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా కేవలం బోర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించిందన్నారు. రాష్ట్రంలో 38 మేజర్ రిజర్వాయర్ల ద్వారా 95.44 లక్షల తాగునీటి కుళాయిలకు అనుసంధానం చేయాల్సి ఉందన్నారు. అయితే గత ప్రభుత్వ పాలకులు మాత్రం కేంద్ర జల్ జీవన్ మిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బోర్ల ద్వారా నీటిని అందించేందుకు ఇష్టానుసారం పనులు చేశారన్నారు. నీటిని ఎక్కడ నుంచి.. ఎలా తీసుకురావాలి..? ఏ పద్ధతిలో నీటిని అందించాలనే కనీస అవగాహన లేకుండా, ముందుగా గ్రామాల్లో పైపులైన్లు వేసేశారన్నారు.

**కేంద్ర పెద్దలకు రూ.70 వేల కోట్ల అవసరం అని చెప్పాం..** కొత్త ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి సూచనల ప్రకారం జల్ జీవన్ మిషన్ పథకంలో రిజర్వాయర్లు, నీటి వనరుల నుంచి నీటిని ఎంత బలంగా గ్రామాలకు అందించాలనే విషయంలో కసరత్తు చేశామని, ఇటీవల కేంద్ర మంత్రి శ్రీ సీఆర్. పాటిల్ ని కలిసినప్పుడు కూడా రాష్ట్ర తాగు నీటి అవసరాలకు మేరకు, జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాల మేరకు కనీసం రూ. 70 వేల కోట్లు అవసరం అవుతాయని, రాష్ట్రానికి కేటాయించిన నిధులను పెంచాలని కోరానన్నారు. దీనికి కేంద్ర మంత్రివర్యులు మీకు రూ. 70 వేల కోట్ల అవసరాలకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సమర్పించాలని కోరారన్నారు. దీనిపై ఇప్పుడు దృష్టి సారించాం, రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరమైన పనులకు సంబంధించిన పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్టును జనవరి, 2025 లోగా రూపొందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, దీన్ని కేంద్ర మంత్రివర్యులకు పంపుతామన్నారు.

**సర్వే ద్వారా అసలు లెక్కలు బయటకు....** నేను ఏ జిల్లాకు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లినా ప్రజలంతా మాకు తాగునీరు లేదని చెబుతున్నారన్నారు. దీంతో అధికార యంత్రాంగాన్ని నేను గత ప్రభుత్వం అసలు జల్ జీవన్ మిషన్ పనుల్లో ఏం పనులు చేసిందన్నారు. ఎంత మందికి తాగునీటి అందించింది, ఎన్ని కుళాయి కనెక్షన్లు ఇచ్చారు, వాటి పరిస్థితి ఏంటి అనే దానిపై పల్స్ సర్వేను యుద్ధ ప్రాతిపదికన చేయాలని చెప్పామన్నారు. గత ప్రభుత్వ పాలకులు చెప్పిన లెక్కల్లో 70.04 లక్షల కుటుంబాలకు నీటి కుళాయిలు ఇచ్చేశామన్నారు.

# మంత్రి పార్థసారధి ని నిందించటం ఎంతవరకు సబబు...?

- బీసీ వర్గాల విస్మయం




**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ప్రభుత్వంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నూజివీడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కొలుసు పార్థసారథి. నిబద్ధతకు, నమ్మిన సిద్ధాంతానికి వెనకడుగు వేయని వ్యక్తిత్వం ఆయన నైజం. శాసనసభ్యులుగా ఎన్నికైన మరుక్షణం నుంచి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల కన్నా మిన్నగా నూజివీడు అభివృద్దే ధ్యేయం ముందుకు సాగుతూ. .... అందరితో వడివడిగా కలిసిపోతున్న ఆత్మీయ నేత వారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గ పరిధిలో జరిగినటువంటి "మహానేత" సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని సొంత పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులు రాజకీయం చేయటం ఎంతవరకు సమంజసమని పలువురు మేధావులు ప్రశ్నిస్తున్నారు. సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం తెలుగుదేశం పార్టీకి సంబంధించినది కాదు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మాదు శివరామకృష్ణ తదితరులు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలు, పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌతు శిరీష (గౌతు శ్యాంసుందర్ శివాజీ కుమార్తె) వీరు ఇరువురు తెలుగుదేశం పార్టీకి చెందినవారు. అయితే ఇదే కార్యక్రమంలో వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ కూడా పాల్గొన్నారు. మల్లవల్లి భూముల రైతులకు నష్టపరిహారం ఇప్పించటంలో విగ్రహావిష్కరణ కార్యక్రమ నిర్వాహకుడు మాధు శివరామకృష్ణ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తనదైన శైలిలో గళం విప్పడం జరిగింది. ఆ సమయంలో జోగి రమేష్ నుంచి పలు ఇబ్బందులు సైతం ఎదుర్కొన్నాడు. అలాగే ఇదే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి, నూజివీడు నియోజకవర్గం శాసనసభ్యులు కొలుసు పార్థసారథి కూడా ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు అనేకం ఉన్నాయి. కొలుసు పార్థసారథి పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఆయన్ని కాదని ఆనాడు మంత్రి హెూదాలో ఉన్నటువంటి జోగి రమేష్ ని పెనమలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా నియమించటంతో తన రాజకీయ భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీలో చేరి సొంత పార్టీ వారి నుంచి ఎన్నో అవమానాలు, అవహేళన సైతం ఎదుర్కొని భూ పోరాటాల గడ్డ అయిన నూజివీడు గడ్డని తన అడ్డాగా మార్చుకుని ప్రత్యర్థులతో కూడా శభాష్ అనిపించుకునే విధంగా పని విధానాన్ని మెరుగు పరచుకున్ని చిరునవ్వుతో క్రమశిక్షణతో, చంద్రబాబు, లోకేష్ లె స్ఫూర్తిగా అట్టడుగున ఉన్న చిన్న కార్యకర్తతో సహా ఎవరు కలిసినా స్పందించే నైజాన్ని అలవర్చుకున్నారు. అటువంటి వ్యక్తి మీద ఆవాకులు చావాకులు పేలటం, నిందలు మోపటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలు, పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌతు శిరీష (గౌతు శ్యాంసుందర్ శివాజీ కుమార్తె)లను పక్కన పెట్టి కేవలం కొలుసు పార్థసారథి ని మాత్రమే టార్గెట్ చేయటం ఎంతవరకు సమంజసం అని బీసీ వర్గాలు పలువురు ప్రశ్నిస్తున్నారు. తనను టార్గెట్ చేయడంతో ఆవేదన చెందిన మంత్రి పార్థసారథి విలేకరుల సమావేశం ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసింది. పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న మంత్రి పార్థసారథిపై జరుగుతున్న ఈ తప్పుడు ప్రచారంని బీసీ వర్గాలు తోపాటు, యాదవ జాతి ఆందోళన వ్యక్తం చేసింది.... ఇతర సామాజిక వర్గాలు ఏం చేసినా చలామణి అవుతుంది కానీ బీసీ వర్గాలు కలవకూడదనే విధానంగా మంత్రి పార్థసారధిపై జరుగుతున్న రాజకీయ దాడిని బీసీ మరియు యాదవ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు.....

# సినిమా పరిశ్రమకు అన్నివిధాలుగా అండగా ఉంటా..

- దిల్ రాజ్ పదవి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ గా వి. వెంకట రమణ రెడ్డి ఏ దిల్ రాజు నేడు ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో నేడు ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. తెలంగాణా లో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్ట్రీ కి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయాని ఈ సందర్భంగామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

**కార్పొరేట్‌కు దీటుగా సివిల్స్ శిక్షణ**
మంత్రివర్యులు ఎస్.సవిత - 2లో

# మంత్రిగా నాగబాబు ఎంట్రీకి "మెగా" బ్రేక్ - అనూహ్య ట్విస్ట్..!!

**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మెగా బ్రదర్ ఏపీ మంత్రిగా ఛాన్స్ దక్కింది. ప్రకటన వచ్చి రోజులు గడుస్తున్నాయి. కానీ, నాగబాబు మంత్రి అయ్యేదెప్పుడు అనేది మాత్రం ఇంకా స్పష్టత రావటం లేదు. రాజ్యసభ సీటు దక్కని నాగ బాబుకు మంత్రిగా అవకాశం ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. మంత్రిని చేసి ఎమ్మెల్సీగా తీసుకోవాలని డిసైడ్ అయ్యారు. అయితే, ఇప్పుడు కొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. నాగబాబు మంత్రిగా ప్రమాణ స్వీకారం కు సిద్ధం అవుతున్న "మెగా" బ్రేక్ ఆసక్తి కరంగా మారింది. నాగబాబు మంత్రిగా ఎప్పుడు రాజ్యసభ రేసులో చివరి వరకు నాగబాబు పేరు వినిపించింది. కానీ, సానా సతీశ్ కు రాజ్యసభ ఖాయం కావటంతో నాగబాబుకు మంత్రిగా అవకాశం ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. నాగబాబు ఏ సభలోనూ సభ్యుడు కాదు. దీంతో, మంత్రిగా చేసి ఆరు నెలల్లో మంత్రిని చేయాలని తొలుత భావించారు. దీంతో, నాగబాబుకు ఇచ్చే శాఖ పైన సీఎం చంద్రబాబు ... డిప్యూటీ సీఎం పవన్ తో చర్చించారు. నాగబాబుకు ప్రస్తుతం కందుల దుర్గేశ్ వద్ద ఉన్న టూరిజం, సినిమాటోగ్రఫీ నాగబాబుకు బదలాయించాలని దాదాపు నిర్ణయానికి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. శాఖల పైనా చర్చ ఇక, కందుల దుర్గేశ్ కు ప్రస్తుతం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న అటవీ పర్యావరణ శాఖ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే.. అసలు నాగబాబు మంత్రిగా ప్రమాణ స్వీకారం ఎప్పుడు అనే దాని పైన కూటమిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నాగబాబును మంత్రిగా ప్రకటన చేసిన తరువాత కుటుంబ పాలన అంశం పైన సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అదే విధంగా జనసేన లో బీసీ వర్గాలకు అవకాశం దక్కకుండా నాగబాబు ను మంత్రిగా తీసుకోవటం పైన అంతర్గతంగా చర్చ సాగుతోంది. టీడీపీ నుంచి పలువురు మంత్రి పదవి ఆశించి భంగ పడ్డారు. ఇప్పుడు, మెగా కుటుంబం నుంచే ఒకే కేబినెట్ లో ఇద్దరు మంత్రులు ఏంటనే చర్చ తెర మీదకు వచ్చింది. ఎమ్మెల్సీ అయినాకనే ఇదే సమయంలో ముందుగా మంత్రిని చేసి.. ఆ తరువాత ఎమ్మెల్సీ చేయాలనే అభిప్రాయం తో పవన్ విభేదించినట్లు తెలుస్తోంది. నాగబాబు ఎమ్మెల్సీ అయిన తరువాతనే మంత్రిగా తీసుకోవాలి అని సూచన చేసారని చెబుతున్నారు. అయితే, వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలు చేసిన రాజీనామాలు ప్రస్తుతం మండలి ఛైర్మన్ వద్ద పెండింగ్ లో ఉన్నాయి. అవి ఆమోదం పొంది..ఎన్నికల సంఘం ఉప ఎన్నికలకు నిర్ణయిస్తే అందులో ఒకటి నాగబాబుకు కేటాయించే ఛాన్స్ ఉంది. ఇక, మార్చి లో మరో నలుగురు ఎమ్మెల్సీలు పదవీ విరమణ చేయనున్నారు. ఆ సమయంలో అయినా నాగబాబు కు ఎమ్మెల్సీగా ఛాన్స్ దక్కనుంది. దీంతో, ఎమ్మెల్సీ అయిన తరువాతనే నాగబాబు మంత్రి అవుతారనే వాదనతో మంత్రిగా మెగాబ్రదర్ ప్రమాణ స్వీకారం పై ఉత్కంఠ కొనసాగుతోంది.



# కార్పొరేట్‌కు దీటుగా సివిల్స్ శిక్షణ

● బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకోవాలి ● త్వరలో అమరావతిలో శాశ్వత సివిల్స్ స్టడీ సర్కిల్ ప్రాంగణం ● నవ్యాంధ్ర నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి ● రాష్ట్ర బీసీ సంక్షేమంబీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమంబీ చేనేత, జౌళి శాఖామంత్రివర్యులు ఎస్.సవిత

**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కార్పొరేట్ స్టడీ సర్కిళ్లకు దీటుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని.. అభ్యర్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమంబీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమంబీ చేనేత, జౌళి శాఖామంత్రివర్యులు ఎస్.సవిత అన్నారు. బుధవారం విజయ-వాడ రూరల్, గొల్లపూడిలో రాష్ట్ర బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను మంత్రి సవిత.. శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులతో కలిసి ప్రారంభించారు. డిజిటల్ తరగతిగదులు, డిజిటల్ లైబ్రరీ, డిస్కషన్ రూమ్స్ తదితరాలను కూడా ఆమె ప్రారంభించారు. మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ 600 మంది అభ్యర్థులు అర్హత పరీక్ష రాయగా.. 100 మంది ఉచిత సివిల్స్ శిక్షణకు ఎంపికయ్యారని వివరించారు. యువత స్టడీ సర్కిల్‌లోని అవకాశాలను ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. దార్శనిక ముఖ్యమంత్రి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారని.. అంతటితో ఆగకుండా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ శిక్షణ అందించేందుకు చొరవచూపారన్నారు. త్వరలో ఆన్‌లైన్ డీఎస్సీ శిక్షణను కూడా ప్రారంభించనున్నట్లు వివరించారు. ఒక్కో సివిల్స్ అభ్యర్థికి దాదాపు రూ. 2 లక్షలు ఖర్చవుతుందని.. ఖర్చుకు వెనకాడకుండా ప్రభుత్వం సివిల్స్ స్టడి సర్కిల్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అభ్యర్థులు కష్టపడి చదివి, సివిల్స్‌లో మంచి ఫలితాలు సాధించి మంచిపేరు తీసుకురావాలని అభ్యర్థులకు సూచించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ సాకారానికి గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప ముఖ్యమంత్రి సారథ్యంలో ఎన్‌డీఏ ప్రభుత్వం కృషిచేస్తోందని.. నవ్యాంధ్ర నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో సివిల్స్ స్టడీ సర్కిల్ కొనసాగుతోందని.. గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో త్వరలో అమరావతిలో శాశ్వత ప్రాతిపదికన మంచి వాతావం-ణంలో సివిల్స్ స్టడీ సర్కిల్ ప్రాంగణం ఏర్పాటవుతుందని.. ఇందుకు సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు.





**సివిల్స్ కష్టం.. క్లిష్టమే అయినా సాధ్యమయ్యేదే: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్**

మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచిగా ఉపయోగించుకొని సానుకూల దృక్పథంలో యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఇప్పటికే తొలి మెట్టును దాటారని.. బాగా కష్టపడి చదివి, సివిల్స్ పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. సివిల్స్ కష్టం.. క్లిష్టమే అయినా సాధ్యమయ్యేదేనని.. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పైకి ఎదగాలన్నారు. కష్టపడుతూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని ఎలా సాధించవచ్చనే విషయానికి ట్వెల్త్ ఫెయిల్ చిత్రం నిదర్శమన్నారు.

**మెయిన్స్‌కు ప్రిపేరవుతూ ప్రిలిమ్స్‌కు ప్రాక్టీస్ చేయాలి: శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**

తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏమి చదవాలి? ఎలా చదవాలి? అనేదానిపై స్పష్టమైన అవగాహన ఏర్పరుచుకొని ముందుకు సాగితే సివిల్స్ విజయం సాధ్యమేనని స్పష్టం చేశారు. సివిల్స్ స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకొని వందకు వందమంది అభ్యర్థులు వచ్చే ఏడాది ప్రిలిమ్స్‌లో అర్హత సాధించి.. మెయిన్స్ ఆపై గెలుపు దిశగా అడుగులేయాలన్నారు. మెయిన్స్‌కు ప్రిపేరవుతా ప్రిలిమ్స్‌కు ప్రాక్టీస్ చేసినప్పుడే విజయం సాధ్యమవుతుందని.. ఈ విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని సూచించారు. తానుకూడా ఎకనామిక్స్ క్లాస్‌లు తీసుకుంటానని శ్రీనివాసరావు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, సెక్రటరీ పోలా భాస్కర్ తదితరులు అభ్యర్థులుకు కల్పించిన సౌకర్యాలు, విజయానికి సోపాలను వివరించారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఎన్‌టీఆర్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ భూ కబ్జాలు, కట్టడాలను ఉపేక్షించం

● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



**అమలాపురం,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణ పరిధిలో కొంతమంది రాజకీయ ప్రతినిధులుగా చెలామణి అవుతూ ప్రభుత్వ స్థలాలను సైతం కబ్జాలు చేసి లే అవుట్లు, భవనాలు నిర్మిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని,వాటిని ఉపేక్షించేది లేదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. బుధవారం అమలాపురంలోని కాపు కళ్యాణ మండపంలో జరిగిన అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా అల్లాడి స్వామి నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. అమలాపురం బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొంత మంది ఆక్రమించుకుని లేఅవుట్లు వేస్తున్నారని వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయం స్థానిక శాసనసభ్యులు దృష్టిలో కూడా ఉందన్నారు. డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రిగా,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, సీనియర్ నాయకులు కింజరపు అచ్చెన్నాయుడును సీఎం చంద్రబాబు నాయుడు నియమించడం శుభ పరిణామం అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కింజరపు అచ్చెన్నాయుడు జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.గత వైసిపి ఐదేళ్ల పాలనలో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అల్లాడి స్వామి నాయుడుని అభినందించారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన శాసనసభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాగిత దంపతులు





**పెడన,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** శ్రీ పైడమ్మ అమ్మవారిని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శిరీష దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కాగితకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గుడి చుట్టుతా ప్రదక్షిణ నిర్వహించిన అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత స్థానిక పాత్రికేయులతో మాట్లాడారు. తన తండ్రి కాగిత వెంకట్రావు హయాంలో ఆలయ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. తాను కూడా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కార్య నిర్వహణాధికారి తిక్కిశెట్టి వెంకట రామ్మోహన్ రావు ఆశాది తోట వెంకట రామారావు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కట్టా హేమ సుందర మూర్తి శివాలయం చైర్మన్ బళ్ల ప్రసాద్ జయలక్ష్మి పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడుచందన నారాయరావు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎసోల్కోల్ వర్షిప్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరం



**కాకినాడ రూరల్,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ,ఏఐసీసీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు ఏఐసీసీ ప్రెసిడెంట్ రిక్కీగూటం, (డాక్టర్ సుధానంద గైనికాలజిస్టు మహాత్మా గాంధీ సంయుక్త ఆధ్వర్యంలో 12 రోజులు పాటు,వివిధ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించామని ఏఐసీసీ అధ్యక్షులు రిక్కీగూటం, డాక్టర్ సుధానంద పేర్కొన్నారు.దీనిలో భాగంగా బుధవారం నాడు కాకినాడలో సర్పవరం గ్రామంలో గల ఎసోల్కొల్ వర్షిఫ్ సెంటర్ ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా రిక్కీ గూటం మాట్లాడుతూ గురువారం నాడు కోటనందూరు , కాకినాడ ,పెద్దాపురంతో పాటు పలు ప్రాంతాలలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పటల్లో ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు పరీక్షలు చేయించారు.డాక్టర్ సుధా నంద,డాక్టర్ నవ్య ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు.అదేవిధంగా హాసిని డెంటల్ క్లినిక్ , పిఠాపురం సిఎంసి కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో దంత,కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మయి రామచెంద్ర , సి. ఎమ్. సి.పిఠాపురం కంటి విభాగం వైద్య సిబ్బంది.మహాత్మా గాంధీ డాక్టర్లు,సిబ్బంది, పి.శ్రీను బాబు,క్యాంపు ఔట్రీచ్ కో-ఆర్డినేటర్ స్వాతి శ్రీ ,డి.చార్లెస్ , సంతోష్ , కరుణాకర్, మోనోమోసెట్టి కుమార్ , దేవిశెట్టి సల్మాన్ , వాలెంటీర్ వీరేంద్ర ,భద్రి తదితరులు.ఈ వైద్య శిబిరానికి కొమ్మిశెట్టి శ్రీ హర్షం,దుర్గా సోము ప్రసాద్ చారిటబుల్ ట్రస్టులు మందులు అందజేసారని బ్రదర్ రిక్కి గూటం తెలిపారు.

## నీటి సంఘం అధ్యక్షులు నరసింహారావు ని అభినందించిన సామినేని



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గం, ఎన్ ఎస్ పి.డీ సి. పరిధిలోని పెనుగంచిప్రోలు 2 నీటి సంఘం ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన పెనుగంచిప్రోలు మండల జనసేన పార్టీ మండల ఉప అధ్యక్షులు యనమందల నరసింహారావు (వై ఎన్ ఆర్ మాస్టర్) ను అభినందించి స్వీట్ తినిపించి న.ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.అనంతరం పెనుగంచిప్రోలు 2 నీటి సంఘం ఛైర్మన్ గా యనమందల నరసింహారావు . సామినేని ఉదయభాను కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు తునికిపాటి శివ, జనసేన నియోజకవర్గం నాయకులు లగడపాటి శంకర్, ఈమని కిశోర్,తన్నీరు గోపి నాథ్, దూడ్ల వినయ్, కత్తుల వెంకటేష్, సుంకర నాగరాజు మరియు పెనుగంచిప్రోలు మండల సమైఖ్య మాజీ అధ్యక్షురాలు. కాకాని. పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగుంట సతీష్ కుమార్ ను వరించిన విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ప్రముఖ పారిశ్రామికవేత్త,సేవా తత్పరులు డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ ని విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ గా విశ్వహిందూ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ మిలింద్ పరాండే ఆశీస్సులతో బుదవారం వి. హెచ్ . పి , జాతీయ ఉపాధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు చేతులమీదుగా అందుకున్నారు. ఈ పదవీ కాలం మూడు సంవత్సరాలు.అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పదవి పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ కి రావడం అభినందనీయం.జాతీయ స్థాయిలో వుండే ఈ కమిటి లో ఉన్నత విలువలు కలిగి సమాజములో విశేష సేవలనందిస్తున్న ప్రముఖ వ్యక్తులలో ఒకరు మాత్రమే ప్రతి రాష్ట్రము నుండి ప్రాతినిధ్యం వహిస్తారు..అలాంటి ప్రతిష్టాత్మకమైన ఇలాంటి హోదా పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ కి రావడం అభినందనీయం.ఎన్నో ధార్మిక సంస్థలకు విరాళాలు ఇస్తూ హిందూ దేవాలయాల అభివృద్ధికి గత అనేక సంవత్సరాలుగా సేవలందించడమే కాకుండా సమాజ సేవ లో ముందుండే పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ ని వి. హెచ్ . పి , జాతీయ ట్రస్టీ గా నియమించడం అభినందనీయం.

## యాదవ ఎంప్లాయిస్ సొసైటీ (వై.ఈ.ఎస్.) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మర్రి.ప్రభాకర్ ఎన్నిక



**నందిగామ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, నందిగామ కు, చెందిన, ప్రభుత్వ ఉపాధ్యాయుడు మర్రి.ప్రభాకర్ ని, యాదవ ఎంప్లాయిస్ సొసైటీ (YES) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నట్లు, రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా, మర్రి ప్రభాకర్ మాట్లాడుతూ యాదవ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో, మిగిలిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కలిసి, తన శక్తి మేరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన, రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు కి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పాలేల రామాంజనేయులు కి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కావేటి.రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## గృహానికి వినియోగించే గ్యాస్ సిలిండర్లను వ్యాపారులు వినియోగం..

● అధికారులు ఎక్కడ అంటున్న వినియోగదారులు...?



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో గృహానికి వినియోగించే గ్యాస్ బండలు ప్రభుత్వం ఇచ్చింది. ఏ హోటల్,టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ వ్యాపారిని చూసిన గృహ అవసరానికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్ని వినియోగిస్తున్న పలువురు వ్యాపారులు,అధికారుల పర్యవేక్షణ శూన్యం..? దీనీ పై చర్యలు తీసుకునే అధికారులు ఎక్కడ..? చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం దుర్వినియోగం చేస్తున్న కొంతమంది అక్రమ దారులు అయ్యిన స్పందించని అధికారులు. గృహానికి వినియోగించే గ్యాస్ సిలిండర్లు వ్యాపారులు వాడుతుంటే అధికారుల కంటపడటం లేదా..? వాళ్ళకీ ముడుపులు, అందుతున్నాయి. మమ్మల్ని ఎవరినీ ఆపలేరు అంటున్నరు వ్యాపారులు..! ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లు వాడకాలపై పౌరసరఫరా శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో మరి వేచి చూడాలి మరి..?

## శ్రీ తిరుపతమ్మ ను దర్శించు కున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారి



**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ని తెలంగాణ బేగంపేట హైదరాబాద్ కు చెందిన ఎన్ఫోరసెమెంట్ అధికారి.ఇ పి పి ఫ్ ఓ ఆఫ్ .డెప్ట్ దేవి అంజన .శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని బుధవారం దర్శించుకున్నారు.. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

## శిశిరం ఆడియో సిడిని ఆవిష్కరించిన ఏపీ ఎఫ్ డి సి మేనేజర్ శ్రీనివాస్ నాయక్



**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ ఆర్ట్స్ బ్యానర్ పై డాక్టర్ రావిపాటి వీరనారాయణ సమర్పణలో, అమి రినేని వెంకట్ ప్రసాద్, సాదు చలపతి, కన్నెగంటి రవి, అనిల్ మూకిరిలు నిర్మాతలుగా సీనియర్ జర్నలిస్ట్, వరల్డ్ రికార్డు హోల్డర్ కనిపర్తి రత్నాకర్ దర్శకత్వం వహిస్తున్న శిశిరం చిత్రం ఆడియో సిడిని ఏపీ ఎఫ్ డి సి మేనేజర్ శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించారు. విజయవాడ ఎఫ్ డీ సి కార్యాలయంలో బుధవారం సీడీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో సినీ నిర్మాణాలను ఎఫ్ డి సి ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రం లో ఏ ప్రదేశం లో నైనా ఉచితంగా షూటింగ్ నిమిత్తం లోకేషన్ల కు ఉచితం గా అనుమతులు ఇస్తుందన్నారు. చిత్ర నిర్మాణం పూర్తిగా ఆంధ్ర ప్రదేశ్ లో జరిగితే పది లక్షలు సబ్సిడీ అందించి చిత్ర నిర్మాణాలను సులభతరం చేస్తుందన్నారు. సింగిల్ విండో పద్ధతిలో బ్యానర్, టైటిల్, లోకేషన్ల అనుమతులు ఇస్తుందన్నారు. ఔత్సాహిక నిర్మాతలు, దర్శకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిశిరం చిత్ర టీం కు అభినందనలు తెలిపారు. దర్శకుడు రత్నాకర్, పాటల రచయిత సురేంద్ర రొద్ద లు మాట్లాడుతూ శిశిరం చిత్రం లోని పాటలను ఆదిత్య మ్యూజిక్ ద్వారా రిలీజ్ కావడం సంతోషకరమన్నారు. పాటలకు సంగీత దర్శకుడుశాండీ అద్భుతమైన సంగీతం అందించారన్నారు.తూములూరు భవ్య శ్రావ్యంగా పాటలను ఆలపించారన్నారు. ఎఫ్ డీ సి అధికారిచల్ల శ్రీనివాసులు, సహ నిర్మాత సాదు చలపతి, శిశిరం చిత్రం పబ్లిసిటీ పార్ట్నర్, విక్రాంత్ పబ్లికేషన్స్ అధినేత చక్రవర్తి, అసోసియేట్ డైరెక్టర్ ఆర్. రమణ, స్టిల్స్ శేఖర్, ప్రొడక్షన్ ఇంచార్జీ ఎం. శ్రీకాంత్, డాక్టర్ విశ్వనాథ్, భాస్కర్, చెన్నుపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం నుండి విజయవాడకు 22:30 కి ఉన్న పల్లె వెలుగును పునరుద్ధరించండి

● మచిలీపట్నం కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్



**మచిలీపట్నం,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మచిలీపట్నం నుండి విజయవాడకు రాత్రి 9:30 తర్వాత పల్లె వెలుగు పాసింజర్ బస్ సర్వీస్ లేని కారణంగా మచిలీపట్నం నుండి విజయవాడ మధ్యలో పలు గ్రామాలకు వెళ్లాల్సిన చిరు వ్యాపారులు రైతులు గ్రామీణులు మహిళలు విద్యార్థులు చిన్న చిన్న షాపుల్లో పనిచేసే కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా డిపో మేనేజర్ మచిలీపట్నం వారి దివ్య సముఖమునకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ రాత్రి 10:30 గంటలకు పల్లె వెలుగు పాసింజర్ సర్వీస్ మచిలీపట్నం నుండి విజయవాడకు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరడం జరిగింది ప్రజలు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని రాత్రిపూట ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారని పేదవారు ప్రయాణ ఖర్చులను భరాయించలేకపోతున్నారని కనుక త్వరితగతిన రాత్రి 10:30 బస్సును పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కోకా ఫణి భూషణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొత్త సినిమాల నిర్మాణాలకు రాయితీలు

●రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజర్ శ్రీనివాసనాయక్

**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సినిమా నిర్మాణాలకు అపారమైన అవకాశాలు ఉన్నాయనీ,అనేక రాయితీ లను రాష్ట్రప్రభుత్వం తరపున అందిస్తు న్నామని రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజర్ శ్రీనివాసనాయక్ అన్నారు. శ్రీకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై డాక్టర్ రావిపాటి వీరనారాయణ సమర్పణలో అమిరినేని వెంకట్‌ప్రసాద్, సాదు చలపతి, కన్నెగంటి రవి, అనిల్ మూకిరి లు నిర్మాతలుగా కనిపర్తి రత్నాకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'శిశిరం'. ఆదిత్య మ్యూజిక్ ద్వారా రూపొందించిన ఈ చిత్రం ఆడియో సిడీలను శ్రీనివాసనాయక్, రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజర్ చల్లా శ్రీనివాసరావులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రదేశంలోనై నా షూటింగ్‌లకు ఉచితంగా అనుమతు లు ఇస్తున్నామన్నారు. చిత్ర నిర్మాణం పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగితే రూ.10 లక్షలు సబ్సిడీ అందించి చిత్ర నిర్మాణాన్ని సులభతరం చేస్తున్నామ న్నారు. సింగిల్ విండో పద్ధతిలో బ్యానర్, టైటిల్, లొకేషన్లకు అనుమతు లు ఇస్తున్నామన్నారు.ఔత్సాహిక నిర్మాతలు, దర్శకులు రాష్ట్రప్రభుత్వం ఇచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్రంలో ఇటీవల సినిమాల షూటింగ్‌లు పెరిగాయన్నారు. కొత్తగా చిత్ర పరిశ్రమలోకి వివిధ రంగాల్లోని ప్రతిభావంతులు కూడా అడుగుపెడుతు న్నారన్నారు.అద్భుతమైన నదీ, సముద్ర తీరాలతోపాటుగా చారిత్రక, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయన్నారు.విద్యారంగ పరిస్థితుల కు అద్దంపట్టేలా నిర్మిస్తున్న చిత్రం 'శిశిరం' ద్వారా సమాజానికి మంచి సందేశం ఇస్తుందన్నారు. సమాజం, విద్యావ్యవస్థ, మానవీయ సంబంధాల ను తెలియజేసేలా మంచి సందేశాత్మక చిత్రంగా 'శిశిరం' నిలుస్తుందన్నారు. రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజర్ చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకుని ఎక్కువ సినిమాలు చేయాలని కోరారు. దర్శకుడు కనపర్తి రత్నాకర్ మాట్లాడుతూ సమాజానికి విద్య ఆవశ్యకతను తెలియజేస్తూ నేటి సమాజంలో చదువు పాత్ర-ప్రమాణాలు-విలువల గురించి తెలియజేయటమే లక్ష్యంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామన్నారు. విలువలతో కూడిన విద్యతోనే సమాజంలో గుణాత్మక మార్పు సాధ్యమనే సందేశాన్ని ఇస్తున్నామన్నా రు.పాటల రచయిత సురేంద్ర రొద్ద మాట్లాడుతూ శిశిరం చిత్రంలోని పాటలను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయటం సంతోషకరమన్నా రు.పాటలకు సంగీత దర్శకుడు శాండీ అద్భుతమైన సంగీతాన్ని అందించారని తెలిపారు.భవ్య తూములూరు శ్రావ్యంగా పాటలను ఆలపించారన్నారు. సహ నిర్మాత సాదు చలపతి, విక్రాంత్ పబ్లికేషన్స్ అధినేత చక్రవర్తి, అసోసియేట్ డైరెక్టర్ ఆర్.రమణ, స్టిల్స్ శేఖర్, ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి ఎం.శ్రీకాంత్, డాక్టర్ విశ్వనాథ్, భాస్కర్, చెన్నుపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆదిత్య మ్యూజిక్ ద్వారా రూపొందించిన పాటల సిడిని శ్రీనివాసనాయక్, చల్లా శ్రీనివాసరావు, అమిరినేని వెంకట్‌ప్రసాద్, సాదు చలపతి, కన్నెగంటి రవి, అనిల్ మూకిరి, కనిపర్తి రత్నాకర్, చక్రవర్తి, ఆర్.రమణ, ఎం.శ్రీకాంత్, డాక్టర్ విశ్వనాథ్, భాస్కర్, చెన్నుపల్లి రామకృష్ణ తదితరులు ఆవిష్కరించారు.



# ఖమ్మం జిల్లాలో ఎన్టీఆర్ అభిమానులు నిరసనకార్యక్రమం



**ఖమ్మం, డిసెంబరు 18: (వార్తాప్రభ)** అసెంబ్లీ ఆవరణంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎన్టీఆర్ ఘాటును తొలగించి అసెంబ్లీ సముదాయాలు కట్టాలి అనే వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఖమ్మం జిల్లాలోని ఎన్టీఆర్ అభిమానులు ఆందరూ కలిసి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టినారు ఈ కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి ఘనంగా ఎన్టీఆర్కు నివాళులర్పించరు. ఎన్టీఆర్ అభిమాన నాయకులు కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అసెంబ్లీని కట్టాలని అన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు . స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమానులు ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాని కేతినేని హరీష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక యుగ పురుషుడని పేదవారి పెన్నిధి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువచేస్తూ ప్రజలకు గుండెల్లోచిరస్థాహేగా నిలిచిన ఉన్న నాయకుడని అంతేకాకుండా కూడు,గుడ్డ,నీడ కోసం ప్రజల్లో అనునిత్యం ఉంటూ ప్రజల గుండెల్లో నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని మండిపడ్డారు. తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయ నాయకుడు కాదు తెలుగువారి గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత శిఖరం అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు మందవరపు సుధాకర్, మీగడ రామారావు, మోతవరపు సుధాకర్, చింత నిప్పు నాగేశ్వరరావు అన్నేటి పృథ్వీ కూచిపూడి జై, నల్లగండ్ల లక్ష్మణ్‌లి , బోడిపూడి రవి, చల్లగుండ్ల రమేష్, తాళ్లూరి నారాయణరావు, నర్రాపునేని శంకర్, తదితరులు ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు...

# వేములవాడలో వ్యక్తి దారుణ హత్య



**వేములవాడ, డిసెంబర్ 18:(వార్తాప్రభ)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మంగళవారం ఉదయం దారుణ హత్య చోటుచేసుకుంది. నూకలమర్రి గ్రామానికి చెందిన రషీద్ (35) అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు కోనయ్యపల్లి రహదారిలో హెూండా యాక్టివా షోరూం పక్కనే కత్తులతో విచక్షణా రహితంగా నరికి చంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రషీద్ తలతో పాటు మొత్తం 20 చోట్ల దాడి గాట్లు ఉన్నాయని, హత్య చాలా పాశవికంగా జరిగిందని తెలిపారు. మృతుడి మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం నిమిత్తం సిద్ధం చేశారు. మృతునికి భార్య సిరిన్, ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. దారుణ హత్య నేపథ్యంలో కుటుంబం కన్నీటి పర్యంతమవుతూ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రషీద్ గంగాధరలో డాక్యుమెంట్ రైటర్గా పని చేస్తూ జీవనో పాధి పొందుతున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ హత్యకు పాల్పడినట్టు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను త్వరగా గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ దారుణ హత్య వేముల వాడ పట్టణంలో తీవ్ర కలకలాన్ని రేపింది. దారుణ హత్యతో స్థానికులు భయాందోళనకు గురవు తున్నారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**హాజీపూర్ డిసెంబరు 18: వార్తాప్రభ)** : ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం గుడి పేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రతిష్ట దిగదార్చిన ఆదానీ నీ తక్షణమే అరెస్ట్ చేయాలి

■ చలో రాజ్ భవన్ ర్యాలీలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 18 (వార్తాప్రభ):** అదాని అవినీతి వ్యవహారంపై ఏఐసీసీ చలో రాజభవన్ పిలుపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ%శీ% నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నెక్లెస్ రోడ్ లోని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు బస్సుల్లో కారుల్లో ద్విచక్రాలపై తరలి వెళ్లారు ముందుగా ఇందిరా గాంధీ విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం నెక్లెస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి జిందాబాద్ రాహుల్ గాంధీ జిందాబాద్ కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు మోడీ పాలన తీరును ఎండగడుతూ దేశ ప్రతిష్టను దిగజార్చిన ఆదానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు అక్కడినుండి రాజ్ భవన్ వరకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు,శ్రీ.పొన్నం ప్రభాకర్,దామోదర్ రాజనర్సింహ,తుమ్మల నాగేశ్వర్ రావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సీతక్క,కొండ సురేఖ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, సీనియర్ నాయకులు,మహిళ నాయకురాలు,తదితరులు పాదయాత్రగా వెళ్లారు.

# నూతన పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు డిసెంబర్ 18 (వార్తా ప్రభ)** తొర్రూరపట్టణంలోని 12 వ వార్డు కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదిరాల రవి కూతురు నూతన పుష్పాలంకరణ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఆడజన్మ అనేది, దివిలో పారిజాతం భూవిలో అమ్మగా, అవతరించేదే అన్నారు. ఒక తల్లిగా ఓ చెల్లిగా భార్యగా, భూదేవిగా, ఓ లక్ష్మీదేవిగా సరస్వతిగా, భరతమాతగా, యావత్ సృష్టికర్తగా ఆడజన్మను సమాజంలో ఆరాధిస్తారని ఆమె తెలిపారు. ఇలాంటి ఆడపిల్లలను సమాజంలో కొందరు చిన్నచూపు చూస్తున్నారని, అలాంటి భావన నుండి సమాజం



బయటపడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సృష్టిలో ఆడజన్మ ఒక వరంగా ప్రతి కుటుంబం భావించాలని, ఆడపిల్ల అని అలుసుగా చూడకుండా, సమాజంలో అబల కాదు సబల అని నిరూపించే విధంగా ఆడపిల్లను చదివిస్తూ సమాజంలో ఎదిగిస్తూ, ఆడ జన్మకి అర్థాన్ని సృష్టిలో వెలుగొందే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆడ పిల్లలు సృష్టిలో సగభాగమని, మహిళలు ఎక్కడ పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పిన నానుడి వాస్తవం అని అన్నారు. ఆడపిల్ల జన్మిస్తే ఆ ఇంటికి లక్ష్మి జన్మించినదని ఆనందించాలని, ఆడపిల్లని చిన్నచూపు చూడకుండా సమాజంలో సగర్వంగా తల ఎత్తుకొని జీవించే విధంగా తల్లిదండ్రులు వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. అదే కాకుండా ఆడపిల్ల చదువుకు ప్రతి కుటుంబం సరైన ప్రాధాన్యతను అందించాలని తెలిపారుఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షులు సోమరాజు శేఖర్ , వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# "అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు"



**అడ్డగూడూరు: డిసెంబర్ 18( వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో అంగన్వాడి మూడవ కేంద్రంలో గర్భిణీ కురుమిండ్ల యాకలక్ష్మి కి బుధవారం సామూహిక శ్రీమంత కార్యక్రమం నిర్వహించామని అంగన్వాడి మూడవ కేంద్రం టీచర్ మల్లమ్మ తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పూలు, పండ్లు అందజేసి శ్రీమంత కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అనంతరం అంగన్వాడి టీచర్ మల్లమ్మ మాట్లాడుతూ.. గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు . పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు పిహెచ్ఎన్ శారద, హెచ్ వి సరోజ, ఏఎన్ఎం మరియ రాణి, ఆశలు కవిత, సునీత, స్వరూప ఆయా యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడలపై స్థానిక ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలి-బిఆర్ఎస్ నేత వెంగళ శ్రీకాంత్ గౌడ్

**వేములవాడ, డిసెంబర్ 18: వార్తాప్రభ)** రాజన్న కోడలపై స్థానిక ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని బిఆర్ఎస్ నేత వెంగళ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్లో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అత్యంత ప్రీతికరమైన మొక్కు కోడెమొక్కులతో ఏటా కోడే మొుక్కుతో కోట్ల రూపాయలలో రాజన్నకు ఆదాయం చేరుకుంటుందని, కానీ ఆదాయం తీసుకువచ్చే కోడెకు మాత్రం రక్షణ కరువైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజన్న కోడెల విషయం పక్కనబెట్టి వ్యక్తిగత విషయాలు తీస్తూ డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మంత్రి కొండా సురేఖ సిఫారసు చేసిన కోడెల పంపిణీ




సక్రమమా, అక్రమమా మీరే తేల్చి చెప్పాలని, ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి స్పష్టత ఇవ్వకపోగా, బీఆరెస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బీఆరెస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి కోడెల మృతిపై శాంతి హెూమం జరుపగా ఆ విషయాన్ని డైవర్ట్ చేయాలని కాంగ్రెస్ నాయకులు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, అలాగే సీఎం సభలో భోజనాల పేరిట ప్లేటుకు 32వేల చొప్పున బిల్లులు వేసి రాజన్న ఈవోకు పంపిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. మూడో విడత కోడెల పంపిణీ జిల్లా కలెక్టర్ కు తెలియకుండా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారని, దీనిపై కలెక్టర్ అధికారులపై రివ్యూ సమావేశం నిర్వహించి, ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన ప్రజలందరికీ తెలుసని గుర్తుచేశారు. తెలంగాణలోనే శైవ క్షేత్రంగా పేరుగాంచిన రాజన్న ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టార్ హెూటల్ గా మార్చిన ఘనత దక్కిందన్నారు. కాంగ్రెస్ చేసిన పాపాలు పోవాలంటే రాజన్న ఆలయ ధర్మగుండంలో నిండా మునిగి తడి బట్టలతో రాజన్న ముందు పొర్లుదండాలు పెట్టి మమ్మల్ని క్షమించు రాజన్న అని వేడుకోవాలని సూచించారు. అనంతరం పోతూ అనిల్ కుమార్ మాట్లాడుతూ నిన్నటి రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు ఆనాడు ఏ పార్టీలో ఉన్నారో ఆ వ్పుడు రేవంత్ రెడ్డి మీద ఏం మాట్లాడారో మాకు తెలుసని, ఒకసారి వీడియో చూస్తే మీకే అర్థమవుతుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు లిక్కిడి మహేందర్, వాసాల శ్రీనివాస్, సుంకపాక రాజు, ఎస్.కె పర్వేజ్, మంతే సందీప్, దురిశెట్టి ప్రేమ్ చారి, బూర రాజశేఖర్, ఎండి రఫిక్, వెంకట సాయి, తీగల హరీష్, చీటి సంధ్యారాణి, రాకేష్, తదితరులు ఉన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# పేదలకు బాసటగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

■ కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 17(వార్తాప్రభ):** ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు బాసటగా నిలుస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హఫీజ్ పెట్ డివిజన్ హుడా కాలనీ కరుణాకర్ మరియు అల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఎల్లమ్మబండ జనాబ్ సయ్యద్ ఇస్మాయిల్ చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్యాలయాన్ని సంప్రదించి,ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 1,20,000/- చెక్కును బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్,నియోజకవర్గ నాయకులతో కలిసి భాదిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# మాజీ కౌన్సిలర్ దేవేందర్ రావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**కూకట్ పల్లి,డిసెంబర్ 18(వార్తాప్రభ):** కూకట్ పల్లి కి చెందిన మాజీ కౌన్సిలర్ దివంగత నేత కురుమయ్య గారి దేవేందర్ రావు వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మరియు, కుటుంబ సభ్యుల తో కలిసి వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు



**దంతాలపల్లి డిసెంబర్ 18 (వార్తా ప్రభ)** సైబర్ నేరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఎస్సై పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో చాలా మంది సైబర్ నేరగాళ్ళు తాము లోకల్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్,ను ఏఎస్ఐ ని, లేదా ఎస్సైగా పని చేస్తున్నాం అని చెప్పి, తన ఇంట్లో ఎవరికో ఒకరికి ఆరోగ్యం బాలేదు అని అత్యవసరంగా డబ్బులు అవసరం ఉందని చెప్పి, డబ్బులు ఫోన్ పే చేయమని అడుగుతున్నారు, కావున అందరు ఇలాంటి ఫోన్ కాల్స్ పై ప్రజలు జాగ్రత్త వహించి ఇలాంటి కాల్స్ ఎవరైనా చేస్తే వెంటనే 1930 కు ఫోన్ చేసి పిర్యాదు చేయాలని తెలిపారు. లేదంటే మీ సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ పిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల (డిసెంబర్ 18)(వార్తా ప్రభ):** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికిపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఎడిటోరియల్

## జమిలి బిల్లు సారాంశం ఏంటి? ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చే వీలు?

ఒక దేశం.. ఒక ఎన్నికల పేరుతో దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు.. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగటం.. అవి పూర్తైన మూడు నెలల వ్యవధిలో దేశ వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థలకు జరగాల్సిన ఎన్నికలను పూర్తి చేసే ఉద్దేశంతో తీసుకొస్తున్న బిల్లే జమిలి. ఈ విధానం అమల్లోకి వచ్చే.. ప్రతి ఏడాది ఏదో ఒక ఎన్నికల రచ్చ.. వాటి ఫలితాల ఆధారంగా రాజకీయ పరిణామాలు.. ఇవన్నీ పాలనా రథాల వేగాన్ని తగ్గించేలా చేస్తున్న పరిస్థితి. అందుకు భిన్నంగా జమిలిని తీసుకొస్తే.. పాలనా వేగం పెరుగుతుందా? అంటే.. పెరుగుతుందనే చెప్పాలి. కాకపోతే.. వాటి కుండే కష్టాలు.. నష్టాలు ఉన్నాయి.మొత్తంగా చూస్తే ఖర్చు పరంగా.. పాలనా పరంగా జమిలి బిల్లు చట్టంగా మారటం దేశానికి ఆరోగ్యకరమనే వాదనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టటానికి ముందు కేంద్ర మంత్రి వర్గం ఆమోద ముద్ర వేయటం తెలిసిందే. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న జమిలి బిల్లును డిసెంబరు 17న పార్లమెంటు ముంగిట్లోకి వచ్చింది. దీంతో.. భారత ప్రజాస్వామ్యంలో ఒక కొత్త అధ్యాయానికి తెర లేచినట్లుగా చెప్పాలి. ఈ బిల్లును చట్టంగా మార్చే క్రమంలో 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్ సభలో ప్రవేశ పెట్టింది. ఓటింగ్ ప్రక్రియ ద్వారా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ ఈ బిల్లును సభ ముందుకు తీసుకొచ్చారు. 30 నిమిషాల చర్చ తర్వాత ఓటింగ్ జరగ్గా.. బిల్లును ప్రవేశ పెట్టేందుకు అనుకూలంగా 269 మంది ఓటు వేయగా.. 198 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో.. బిల్లు సభలో ప్రవేశ పెట్టేందుకు అనుమతిస్తూ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోద ముద్ర వేశారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్.. దాని మిత్రపక్షాలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగ మూల స్వరూపాన్ని మార్చేలా ఈ బిల్లు ఉందన్న వాదనను బీజేపీ కూటమి సర్కారు నో చెబుతోంది. అలాంటి పని తాము చేయట్లేదని స్పష్టం చేస్తోంది.సభలో ప్రవేశ పెట్టిన ఈ బిల్లు సారాంశం ఏమిటి? ఒకవేళ ఈ బిల్లు ఉభయసభల ఆమోద ముద్ర పడిన తర్వాత.. అమల్లోకి రావటానికి ఎంత కాలం పడుతుంది? లాంటి అంశాల్ని చూస్తే ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. ఇప్పటికే వెలువడిన ఊహాగానాల్ని చూస్తే.. 2029 లోపే దేశ వ్యాప్తంగా జమిలి ఎన్నికలకు వెళ్లటం ఖాయమన్న అంచాల్లో అర్థం లేదన్న విషయం బిల్లును చూస్తే అర్థమవుతుంది.బిల్లు సారాంశాన్నిక్లుప్తంగా చూస్తే. ఈ బిల్లు ఏం చెబుతోంది? ఉభయ సభల ఆమోదం.. రాష్ట్రపతి సంతకం చేసిన తర్వాత ఏం జరుగుతుంది? లాంటి అంశాల్లోకి వెళితే.. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత జమిలి ఎన్నికలు దేశంలో తొలిసారి ఎప్పుడు జరిగే అవకాశం ఉందన్న దానిపై క్లారిటీ వచ్చే వీలుంది. బిల్లు సారాంశాన్ని పరిగణలోకి తీసుకుంటే జమిలి ఎన్నికలు దేశంలో 2034 నుంచి జరిగే వీలుందని చెప్పాలి.129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్న తర్వాత జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్ సభ తొలి సిటింగ్ డేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలూ.. లోక్ సభ కాలపరిమితితో పాటు ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్ సభ.. అసెంబ్లీ ఎన్నికలన్నీ ఏక కాలంలో జరుగుతాయి. లోక్ సభ కానీ అసెంబ్లీ కానీ పూర్తి కాలం ముగియక ముందే రద్దు అయితే.. వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది.మరింత వివరంగా చెప్పాలంటే.. 2029 మేలో సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడే 19వ లోక్ సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్దారిస్తే.. ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ.. ఆ లోక్ సభ తో పాటు ముగుస్తాయి. దీంతో.. ఏపీ.. ఒడిశా.. అరుణాచల్ ప్రదేశ్.. సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఎందుకంటే.. ఈ రాష్ట్రాల్లో 2004 నుంచి ఇప్పటివరకు లోక్ సభతో పాటే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. నిజానికి విభజన తర్వాత కూడా తెలంగాణ కూడా ఆ బాటలోనే నడిచింది. అయితే.. తెలంగాణ తొలి ప్రభుత్వం ఐదేళ్లు పూర్తి కాక ముందే ఎన్నికలకు వెళ్లటం ద్వారా.. ఆర్నెల్లు ముందుగా జరుగుతున్న పరిస్థితి.రాబోయే రోజుల్లో తెలంగాణ.. రాజస్థాన్.. మధ్యప్రదేశ్.. ఛత్తీస్ గఢ్ లకు తదుపరి అసెంబ్లీ ఎన్నికల 2028 నవంబరు – డిసెంబరులో జరుగుతాయి. మామూలుగా అయితే ఐదేళ్లు మనుగడలో ఉండి.. ఆ వెంటనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ.. అందుకు భిన్నంగా ప్రభుత్వ పదవీ కాలం ముగిసిన తర్వాత.. అందరితో కలిసి వెళ్లేందుకు వీలుగా.. రాష్ట్రపతి పాలనను విధించే వీలుంది.అదే సమయంలో 2028 మే.. జూన్ లలో జరిగే కర్ణాటక.. త్రిపుర.. మేఘాలయ.. నాగాలాండ్ లాంటి రాష్ట్రాల అసెంబ్లీలు 2033 మే.. జూన్ లో ముగుస్తాయి. 2034తో జరిగే లోక్ సభ ఎన్నికలకు దాదాపు ఏడాది సమయం ఉంటుంది. దీంతో.. జమిలిలో భాగంగా ఎన్నికల్ని నిర్వహించేందుకు ఏడాది పాటు రాష్ట్రపతి పాలనలో ఉంచాల్సి ఉంటుంది.ఇలా.. ముందు జరిగే వాటిని వెయిట్ చేయించటం.. తర్వాత జరిగే వాటి గడువును కుదించటం ద్వారా.. అన్ని రాష్ట్రాల ఎన్నికల్ని ఒకేసారి జరిపేలా ప్లానింగ్ ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ



**చేజర్ల డిసెంబరు 18 (వార్తాప్రభ)** మండలంలోని వలువురు వైఎస్సార్సీపీ నాయకులను బుధవారం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు. గాలిపాళెం గ్రామంలో పోలంరెడ్డి పుల్లారెడ్డి కుమారుడు పోలంరెడ్డి విజయశంఖర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే మేకపాటి పరామర్శించారు. ఆయన వెంట మండల వైఎస్సార్సీపీ నాయకులు మరియు మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఉన్నారు.

## కోకిలమ్మ గానము

నెమలమ్మ నాట్యము
పల్లవించు వినోదము
పరవశించు హృదయము
కోడిపుంజు కూతలు
పల్లె ప్రజల పాటలు
ఆనందం పంచును
ఆహ్లాదమునిచ్చును
నేర్చుకున్న రాతలు
మార్చును తలరాతలు
శుద్ధమైన చేతలు
తెచ్చిపెట్టు ఘనతలు
పసి పిల్లల ముఖములు
వికసించిన పూవులు
దేదీప్యమానంగా
వెలిగిపోయె ప్రమిదలు

Akshara Satyam అక్షరసత్యము

గద్వాల సోమన్న,
**ఎమ్మిగనూరు,**
9966414580.

# 51,53,డివిజనుల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ చూపండి

■ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలు ■ 51,53,డివిజనుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పర్యటన





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి(సుజన) ఆదేశాల మేరకు 51 వ, డివిజన్ లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జి ప్రత్తిపాటి శ్రీధర్ తో కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్, మహాదేవు అప్పాజీరావు పర్యటించారు. ముఖ్యంగా కొండ ప్రాంతంలో పర్యటించి డివిజన్లోని పలు సమస్యలపై విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ కీర్తన మరియు ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ అధికారులతో పర్యటించి రాజగిరి వారి వీధి, పితానీ అప్పలస్వామి వీధి,గణపతిరావు రోడ్డు లో కొండ ప్రాంతంలో ముఖ్యంగా ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్లి అలాగే నిత్యం శానిటేషన్ పరంగా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఎటువంటి సమస్య ఉన్న త్వరితగతిన ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు . ఈ పర్యటనలో 53 వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ రావు స్థానిక కూటమి నాయకులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి , టౌన్ ప్లానింగ్ విభాగం డిసిపి బోస్ ,51వ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ శివరాం ప్రసాద్ సచివాలయం సిబ్బంది విఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల పైనే చరిత్ర కలిగిన కోమల విలాస్ నేడు లక్కీ రెస్టారెంట్ గా గుర్తింపు తెచ్చుకోనుంది

■ కొత్తపేటలో వైభవంగా లక్కీ రెస్టారెంట్ ప్రారంభించిన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక కొత్తపేట కోమల విలాస్ సెంటర్లో లక్కీ రెస్టారెంట్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. బుధవారం లక్కీ రెస్టారెంట్ ను విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఇరానీ చాయ్ కౌంటర్ ను షేక్ ఫాతిమా బేగం , క్యాష్ కౌంటర్ ను గూడేల శ్యాం కుమార్– జ్యోతిక కళ్యాణి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వన్ టౌన్ ప్రాంతంలో లక్కీ రెస్టారెంట్ ప్రారంభం కావడం అభినందనీయమని అన్నారు. చక్కటి ఆహార పదార్థాలను అందజేసి ఈ ప్రాంతం పేరును లక్కీ రెస్టారెంట్ సెంటర్ గా పిలుచుకునేంతగా ప్రజలకు చేరువ కావాలని నిర్వాహకులకు సూచించారు. లక్కీ రెస్టారెంట్ ప్రొప్రైయిటర్లు షేక్ ఖాజా మొహినుద్దీన్, రాళ్లపల్లి లక్ష్మి మాట్లాడుతూ వన్ టౌన్ ప్రాంత ప్రజలకు చక్కటి రుచికరమైన ఆహార పదార్థాలను అందజేయాలనే లక్ష్యంతో తాము లక్కీ రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. అందరికీ అందుబాటు ధరలలో వెజ్, నాన్ వెజ్ బిర్యానీలు, షవర్మ, గ్రిల్ చికెన్, వివిధ రకాల టిఫిన్లు, ఇరానీ చాయ్, తదితర ఆహార పదార్థాలను రుచికరంగా, పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. లక్కీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహదేవు అప్పాజీ రావు, మరుపిళ్ల రాజేష్, ఉమ్మడి చంటి, మండే పూడి ఛటర్జీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోతిన వెంకట మహేష్, పోతిన బేసు కంటేశ్వరుడు, రాయన నరేంద్ర,అత్తులూరి పెద్దబాబు, మైలవరపు దుర్గారావు, సగురుపిళ్ల రమేష్, పైలా పాపారావు, దేరంగుల రమణ, పోతిన అవినాష్, పిళ్లా సూరిబాబు (జగ్గు), మజ్జి శ్రీను,లింగిపల్లి రామకృష్ణ, ఈది పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు విధానం పొదుపు చేయాలి

■ బాలికోన్నత పాఠశాలలో సుందర పొదుపుపై అవగాహన



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):–** డాక్టర్ నార్ల తాతారావు తాపా విద్యుత్ కేంద్రం జాతీయ ఇంధన వారోత్సవాల సందర్భంగా కొండపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ సెక్రటరీ యమ్ సుశీల మాట్లాడుతూ నేటి సంకల్పం రేపటి వెలుగుకు సహకారం అవుతుందని, విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా అవుతుందని తెలిపారు. ఇంధన పరిరక్షణ కు ప్రతి ఒక్కరు ఎల్ఈడి బల్బ్ లు, కరెంట్ ఇస్త్రీ పెట్టెల వాడకం, ఎక్కువ స్టార్ లు ఉన్న గృహోపకరల వాడకం గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థు తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి వందన పొదుపు గురించి అవగాహన కల్పించాలని కోరారు. అనవసరంగా విద్యుత్ వాడ రాద, లైట్స్,ఫ్యాన్స్ అవసరం అయినప్పుడే వాడాలని, పాఠశాలలోలల్లో కూడ పాఠశాలలో అవసరం లేనప్పుడు ఆఫ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో పర్యవేక్షక ఇంజినీర్ ఇ సి వెంకటరావు,ఎనర్జీ మేనేజర్ బి హరి కొండపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం యల్ సుహాసిని, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సాధికారతను సాధించాలి




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళలు అన్ని రంగాల్లో సాధికారతను సాధించాలని సీఐఐ ఇండియన్ ఉమెన్ నెట్వర్క్ వైస్‌ఛైర్మన్ చంద్రిని చందనా ఆకుల అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కళాశాల ఉమెన్ ఆఫ్ వర్త్ (డబ్ల్యూఓడబ్ల్యూ) క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన చంద్రిని చందనా ఆకుల మాట్లాడుతూ విద్యార్థినులు సమాజంలో ఉన్నతంగా ఎదగటానికి కృషి చేయాలన్నారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చే దిశగా అడుగులు వేయాలని సూచించారు. నూతన క్లబ్ ద్వారా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి అన్ని రంగాల్లో ముందడుగు వేసేందుకు కావాల్సిన శక్తియుక్తులను పొందాలని సూచించారు. విద్యార్థినులు ధైర్యంగా తాము ఎంచుకున్న రంగాల్లోకి అడుగులు వేయాలని కోరారు. తొలుత జరిగిన ర్యాంప్‌వాక్, మిస్ ఉమెన్‌లీడర్ తదితర పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, కోశాధికారి కాజా రాఘవయ్య, సహాయ కార్యదర్శి గ్రంధి పవన్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణకుమార్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌బాబు, క్లబ్ కోఆర్డినేటర్ నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.




# మమ్మల్ని గ్రామ వ్యవసాయ అధికారిగా మార్చండి

జిల్లా వ్యవసాయ సహాయకుల సంఘం అధ్యక్షుడు జి.బ్రహ్మేంద్ర



**చేజర్ల డిసెంబరు 18 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని కలిసి రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సహాయకులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కుంటున్న వారి సమస్యలు గురించి వివరించి మమ్మల్ని మాతృశాఖ అయిన వ్యవసాయ శాఖలో విలీనం చేయమని గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులుగా పిలవబడే మమ్మల్ని గ్రామ వ్యవసాయ అధికారిగా మార్చమని చేజర్ల మండలంలోని పెరుమాళ్ల పాడు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న నెల్లూరు జిల్లా వ్యవసాయ సహాయకుల అధ్యక్షులు జి.బ్రహ్మేంద్ర నారా లోకేష్ ను అభ్యర్థించడం జరిగింది.

# ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ పరిపాలనా విభాగం ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు

■ ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్రిస్మస్ వేడుకల సందర్భంగా బుధవారం ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ పరిపాలనా విభాగం సిబ్బంది పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సెమి క్రిస్మస్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పాల్గొనారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ..... పోలీసు మరియు పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బందికి ముందుగా రాబోయే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు, పండుగల ఆదర్శాలు, సిద్ధాంతాలను అందరూ పాటించాలని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు మీరందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా మరియు ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అనంతరం సెమి క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తోపాటు, ఇన్ చార్జ్ అడ్మిన్ డి.సి.పి. కృష్ణమూర్తి నాయుడు , ఏ.ఓ. శ్రీమతి సునితా , పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ సోమయ్య , ఏ.సి.పి.లు మరియు పరిపాలనా విభాగ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న నాయకులు

**చేజర్ల డిసెంబరు 18 (వార్తాప్రభ)** కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు ఆధ్వర్యంలో బుధవారం చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి గ్రామానికి చెందిన మరియు గొల్లపల్లి 24 ఎల్ కాలువ అధ్యక్షులు ఉడతా హాజరతయ్య అలాగే కొట్టాలు గ్రామానికి చెందిన గుత్తా శ్రీధర్ నాయుడు ఓబులాయపల్లి గ్రామానికి చెందిన నలుబోతు శివకృష్ణ లు కలిసి నెల్లూరు సంతపేటలో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాలు తీసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు ప్రణాళికలు నచ్చి శాశ్వత సభ్యత్వం తీసుకున్నామని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ గ్రామంలోని మండలంలోని ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.



# మంత్రి ఆనంని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉడత హాజరత్తయ్య



**చేజర్ల డిసెంబరు 18 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి క్యాంపు కార్యాలయము నందు 24 ఎల్ సోమశిల కాలువ అధ్యక్షులు ఉడత హాజరత్తయ్య మరియు పాడేరు చెరువు ఉపాధ్యక్షులు యరగర్ల మనోహర్ లు బుధవారం మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు సహకారంతో మండలంలోని ఆయా చెరువుల కింద ఉన్న రైతులకు అండగా ఉంటామని తెలియజేశారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు -మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలిపట్నం డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)**దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం, పోతేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యల పరిష్కారం కోసం ఆ గ్రామంలోని సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలను చేపడుతోందని, ఈ క్రమంలో ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలలోని ప్రతి గ్రామంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే విధంగా మీ భూమి మీ హక్కు పేరుతో రెవిన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. గత ప్రభుత్వంలోని పాలకులు వారి ఇష్టారాజ్యంగా భూ సరిహద్దులను మార్చేసి అవకతవకలకు పాల్పడ్డారన్నారు. వాటన్నిటిని సరిచేసే క్రమంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి పెట్టిన ఐదు సంతకాల్లో రెండవ సంతకంతో భూ హక్కు చట్టాన్ని రద్దు చేశారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రతి రెవిన్యూ గ్రామ పరిధిలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. పోతేపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్లు నిర్మించడంతో పాటు గుంతలతో పాడైపోయిన రోడ్లన్నీ కూడా మరమ్మతులు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సెంటు భూమి ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చేవారని అవి ఏ విధంగాను సరిపోక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు రూ.2.50 లక్షలను మంజూరు చేస్తుందని, దానితోపాటు అవసరమైన వారికి బ్యాంకు ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పోతేపల్లిలో జువెలరి పార్క్ ఏర్పాటుతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణంతో పాటు అనుబంధ పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు కల్పనతో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతంలో తాగునీరు, డ్రైనేజ్ సమస్య ఉందని, త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. పోతేపల్లె నుంచి పెదపట్నం గ్రామం వరకు నీటి సమస్యను అధిగమించేందుకు నేరుగా కృష్ణానది నుంచి పైపులైను నిర్మాణం లేదా ఈ ప్రాంతంలో ఒక పెద్ద చెరువును నిర్మించి నిరంతర నీటి సరఫరాకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ మీ భూమి మీ హక్కు నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల కార్యక్రమం నిర్వహిస్తూ భూ సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి రికార్డులను తారుమారు చేసి అక్రమాలకు పాల్పడిందని, దానిని రద్దుచేసి రైతులకు న్యాయం చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ప్రజలకున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజల వద్దకే పాలనతో అధికారులను గ్రామాలకు పంపి సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలను రద్దుచేసి, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే విధంగా నూతన పాసు పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కే స్వాతి, తహసిల్దార్ మధుసూదన రావు, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు లంకే శేషగిరిరావు, లంకె నారాయణ ప్రసాద్, తలారి సోమశేఖర్, మధు, ఆంజనేయులు, కుంచె నాని, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేంపాడు,చాగంటిపాడు గ్రామాల మీదుగా (242) బస్సు ఏర్పాటు



**గన్నవరం, డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఉంగుటూరు మండలం, వేంపాడు, చాగంటిపాడు గ్రామాలు మీదగా ఉయ్యూరు గన్నవరం (242) బస్సు ఏర్పాటుచేసిన గన్నవరం శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు గారు. ఈ గ్రామాల మీద గా గత 25 సంవత్సరాలుగా ఎటువంటి రవాణా సౌకర్యం లేనియెడల ప్రజల సౌకర్యార్థం బస్సును ఏర్పాటు చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు బర్మా భాస్కరరావు. పార్టీ అధ్యక్షులు జంప నాగమల్లేశ్వరరావు. వేంపాడు గ్రామ సర్పంచి నాగనబోయిన శివ నాగబాబు. పార్టీ అధ్యక్షులు కొలుసు రవీంద్రబాబు. చాగంటిపాడు గ్రామ సర్పంచి అప్పికట్ల లక్ష్మీ అనూష. సోమిశెట్టి లక్ష్మణస్వామి. పిరాటి అనిల్ కుమార్ . పసుపులేటి వెంకటసుబ్బారావు గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆంధ్ర నలంద విద్యార్థులకు బహుమతులు అందజేసిన పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవా సంస్థ



**గుడివాడ డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** వివిధ అంశాలలో పరిణతి సాధించిన విద్యార్థులకు పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాడు బహుమతులు అందజేశారు.సంస్థ నిర్వాహకురాలు పుట్టి నాగలక్ష్మి సౌజన్యంతో ఈ బహుమతులకు అందజేశారు. భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న కళా ఉత్సవంలో జాతీయ పోటీలకు వెళుతున్న విద్యార్థులకు బాలరంగ్ లో దింసా నృత్యంతో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి పొందిన ఆంధ్ర నలంద మున్సిపల్ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుడివాడ విద్యాశాఖ అధికారి పద్మారాణి బహుమతులను అందజేశారు. బహుమతులు అందజేసిన పుట్టి నాగలక్ష్మిని వాటిని సాధించిన విద్యార్థులను డివైఈవో పదహారాణి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యురాలు పుట్టి భారతి డిసిసిబి సెక్రెటరీ షేక్ జాన్ సాహెబ్ పల్లెబాట సునీత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ స్రవంతితదితరులు పాల్గొన్నారు.

## నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై స్పెషల్ డ్రైవ్







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో పెరిగిపోతున్న సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ దృశ్యం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జరిచేయగా, అందులో భాగంగా నగరంలో వివిధ ప్రాంతాలలో సానిటరీ ఇన్స్పెక్టర్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ అమలులో ఉన్న వివిధ షాపులను మరియు వ్యాపార సంస్థలను తనిఖీ చేసి వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వినియోగించవద్దని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పర్యావరణహిత వస్తువులనే వాడాలని విన్నవించారు, ముఖ్యంగా వ్యాపారస్తులు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడినచో వారిపై కఠినమైన చర్యలు తీసుకొని, జరిమాన విధిస్తారని తెలిపారు.

## భవానీ దీక్షా విరమణలకు టెక్ తోడు..

**- అందుబాటులోకి వచ్చిన ఆధునిక యాప్**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. టెక్ తోడుగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ యాప్‌ను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమన్వయ శాఖల సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర బాబుతో కలిసి యాప్‌ను పరిశీలించారు. భక్తులకు మరింత సౌకర్యంగా ఉండేలా చేయాల్సిన మార్పులపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ మొబైల్ యాప్‌ను భక్తులు గూగుల్ ప్లేస్టోర్, యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని.. దర్శనాల బుకింగ్, దర్శనాల సమయం, ప్రసాదం కౌంటర్లు, పూజా విధానాలు, అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాలు, పార్కింగ్ ప్రాంతాల్లో రద్దీ, ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్, ఫిర్యాదుల నమోదు, అత్యవసర ఫోన్ నంబర్లు, ప్రత్యేక కార్యక్రమాల వివరాలు ఇలా సమస్త సమాచారం యాప్‌లో అందుబాటులో ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. భక్తులు https://play.google.com/store/apps/details?idRio.ionic.starterbhavaniలింక్ ద్వారా భవానీ దీక్ష 2024 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

## వార్ వన్ సైడ్ అయినా ఆగని ఆలపాటి ప్రచారం



**విస్సన్నపేట డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక శ్రీ సిద్ధార్థ ఎలైట్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థ అధినేత మేడా మోహనరావు పూలదండలతో భారీ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కరస్పాండెంట్ ఎం సత్యనారాయణ, కాజా శ్రీను, రమణ కుమార్, కుమార్, అశోక్ బాబు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# అతిధులు మెచ్చేలా, ఆహ్లాదకరంగా ఉండేలా సుందరీకరణ పనులు

■ బెంగుళూరు, చెన్నై ఎయిర్ పోర్ట్ బ్యూటిఫికేషన్ కు ధీటుగా గన్నవరం విమానాశ్రయ బ్యూటిఫికేషన్ ■ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి ■ గ్రీనరీ సుందరీకరణ పనుల పురోగతి పై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గన్నవరం శాసనసభ్యులు,ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్



**డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాజధాని అమరావతికి కీలకమైన గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి విజయవాడ రూరల్ రామవరప్పాడు వరకు చేపడుతున్న గ్రీనరీ సుందరీకరణ పనులు చెన్నై, బెంగుళూరు ను తలదన్నేలా ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష్ కార్పోరేషన్ , నేషనల్ హై వే ఆథారిటీ ఆఫ్ ఇండియా, పంచాయితీ , విద్యుత్ అధికారులను గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ సూచించారు. 13 కిలోమీటర్ల మేర 6.48 కోట్ల నిధులతో చేపడుతున్న బ్యూటిఫికేషన్ పనుల పురోగతి పై బుధవారం అయోధ్య నగర్లోని కార్యాలయం లో అధికారులతో ఆయన సమావేశమయ్యారు. అతిధులు మెచ్చేలా, ఆహ్లాదకరంగా ఉండేలా సుందరీకరణ చేయాలనీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అన్నిశాఖల అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రత్యేకించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలని పంచాయితీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెత్త రోడ్డు మీద వేసే వారిపై చర్యలు తీసుకోవాలని అప్పటికి స్పందించక పోతే జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు. పశువులు గ్రీనరి పాడుచేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే పై లైటింగ్ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని తాను ఈ సమస్య పై ఎన్నోసార్లు చెప్పిన ఇంకా సమస్యలు రావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. విమానాశ్రయ కారిడార్ లోని సెంట్రల్ మీడియన్‌పై తారు చెత్తను వేయడం వల్ల పచ్చదనం దెబ్బతింటుందన్నారు. ప్రజలు విసిరే వాటర్ బాటిళ్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. విద్యుత్ సిబ్బంది కారిడార్ ప్రాంతంలోని అవెన్యూ చెట్లను విచక్షణారహితంగా నరికివేస్తున్నారని దీనివల్ల చెట్ల కింద వున్నా గ్రీనరీ దెబ్బతింటుందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. హార్టికల్చర్ అధికారి పర్యవేక్షణలో మొక్కలను కత్తిరించేటప్పుడు విద్యుత్ శాఖ అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హైవే పై పశువులను మేపుతున్నారని పశుపోషకులకు అవగాహన కల్పించాలన్నారు. ఎయిర్‌పోర్ట్ కారిడార్ రోడ్డులో కటౌట్లు, ఫ్లెక్స్ మరియు హోర్డింగ్‌ల కారణంగా పచ్చదనం దెబ్బతింటుందని నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీ లు, కట్ అవుట్ లు ఏర్పాటు చేయకుండా చూసుకోవాలని సూచించారు. గ్రీనరీ ఏరియాలో వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల పచ్చదనం దెబ్బతింటుందని ముందుగా షోరూం, అపార్ట్మెంట్ వారికీ తెలియచెప్పాలని అప్పటికి వినని పక్షంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాంటేషన్ ఇబ్బంది కలిగించే చర్యలు మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల న్నారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారని అందుకు అనుగుణంగా అధికారులు పనులను చేయాలనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ రాజశేఖర్ రెడ్డి , నాగేశ్వర రావు , గన్నవరం సీఐ శివ ప్రసాద్ , పటమట ఎస్సై హరి కృష్ణ , గుణదల ఈఈ రామ మూర్తి పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ హుండీలు లెక్కింపు ఆదాయం రూ 3 కోట్ల68 లక్షల 90 వేల 834 లు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించగా 3,68,90,834/- లు గా అధికారులు ప్రకటిం చారు.



కానుకల రూపములో బంగారం: 560 గ్రాములు, వెండి: 9 కేజీల 30 గ్రాములు,విదేశీ కరెన్సీయు ఎస్ - 519 డాలర్లు, ఆస్ట్రేలియా - 80 డాలర్లు,కువైట్ - 1 దినార్,క్వతార్ - 204 రియాల్స్, యు ఏ ఈ - 165 దిర్హమ్స్,మలేషియా - 516 రింగేట్లు,సౌదీ అరేబియా - 130 రియాల్స్,కేనేడా - 60 డాలర్లు,ఒమాన్ - 1700 బైంసా, 1 రియాళ్,సింగపూర్ - 916 డాలర్లు.మాల్దీవులు -55 రూపియాలు. వచ్చాయి. ఈ-హుండీ సదుపాయం ద్వారా దేవస్థానం నకు వచ్చిన మొత్తం రూ.1,16,429/-లు..ఈ హుండీ లెక్కింపు నందు ఆలయ డీప్యూటీ ఈవో ఎమ్.రత్న రాజు, దేవాదాయ శాఖ అధికారులు, ఏఈఓ లు మరియు ఆలయ సిబ్బంది, ఎస్ పి ఎఫ్ మరియు వన్-టౌన్ పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికైన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లకు ఎమ్మెల్యే సౌమ్య శుభాకాంక్షలు



**వీరులపాడు డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** బుధవారం నాడు కాకాని నగర్ కార్యాలయంలో వీరులపాడు మండల డిసి ప్రెసిడెంట్ కాపా రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ కోట రామారావు వీరులపాడు మండల మరియు నందిగామ మునేరు నీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.హో ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లకు తంగిరాల సౌమ్య అభినందనలు తెలియజేశారు.

## ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ విధానంతో సకాలంలో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి -సిఎస్

**అమరావతి,డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** డిసెంబరు:రాష్ట్రంలో ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో సకాలంలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ పై అనగా ఎస్ఐపిసి,ఎస్ఐపిబి సమావేశాల తర్వాత ఆయా పెట్టుబడుల ప్రతిపాదనల పర్యవేక్షణ అంశాలపై సకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ సమీక్షించారు.క్షేత్ర స్థాయిలో కొన్ని శాఖలకు జిల్లా స్థాయి అధికారి లేనందున జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నోడలు అధికారిగా సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.వివిధ యూనిట్లు ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహం మరియు ఎగుమతుల కమిటీ ముందు ఉంచి సకాలంలో ఆయా పరిశ్రమలు,యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు. పరిశ్రమ ఏర్పాటులో డిపిఆర్ స్థాయి నుండి యూనిట్ గ్రౌండింగ్ అయ్యే వరకూ నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ కింద ఇకపై ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షించాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు. ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనేది ఒక సమర్థవంతమైన డిజిటల్ ప్లాట్‌ఫామ్ అని దీనిద్వారా రాష్ట్రంలో వివిధ విభాగాల ద్వారా ఏర్పాటవుతున్న ప్రాజెక్టలను ట్రాక్ చేయడం ఎక్కడైనా వాటి ఏర్పాటులో అడ్డంకులుంటే వాటిని సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు ఈవిధానం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.వివిధ ప్రభుత్వ విభాగాలు ప్రాజెక్ట్ స్థితిని నిరంతరం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించేందుకే గాక జిల్లా పరిశ్రమ కేంద్రాలు ప్రాజెక్ట్ సమాచారం మరియు నవీకరింప చేసేందుకు ఈట్రాకర్ విధానంలో అన్ని విధాలా ఉపయోగపడుతుందని సిఎస్ పేర్కొన్నారు.అంతేగాక ఇన్వెస్టర్లు ప్రాజెక్టల పురోగతి చెక్ చేయడానికి ఇన్వెస్టర్లు లాగిన్ అయి పరిశీలించుకోవచ్చని తెలిపారు.ప్రాజెక్ట్ ఏర్పాటులో బాటిల్ నెక్స్ గుర్తించి సకాంలో పరిష్కరించేందుకు,ప్రభుత్వాలకు డేటా ఆధారిత సమాచారాలను అందించి ప్రక్రియలను వేగవంతం చేయడంలో ఈవిధానం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.ప్రతిపాదిత ప్రజెక్టును ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు మానిటర్ చేసి ఎస్ఐపిసి, ఎస్ఐపిబిల ఆమోదం పొందాకు సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పరిశ్రమలు,ఇతర శాఖల అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐఅండ్ఐ,ఐటి అండ్ సి,పుడ్ ప్రాసెసింగ్,నెడ్ క్యాప్ తదితర 14 విభాగాలకు చెందిన లైన్ డిపార్టుమెంట్లు ఈఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఎస్ఐపిబి ఆమోదం పొందాక సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.అంతేగాక వారానికి ఒకసారి దీనిపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అదే విధంగా జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్లు కూడా ఎప్పటికప్పుడు ఈట్రాకర్ డాష్ బోర్డును మానిటర్ చేయాలని సిఎస్ ఆదేశించారు. ఈసమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,ఎండి నెడ్ క్యాప్ కెవిఎన్.చక్రధరబాబు,పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త కిషోర్,ఆశాఖ జెడి రామలింగేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఈ పండు పోషకాల పవర్‌హౌజ్.. తింటే బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు!



సాధారణంగా మనందరం ఎక్కువగా తినే పండ్లు మామిడి, జామ, యాపిల్, అరటి, నారింజ, బత్తాయి, దానిమ్మ, పియర్, పుచ్చకాయ వంటి పండ్లను ఎక్కువగా తింటుంటాం. కానీ, కొన్ని ప్రత్యేకమైన, చాలా అరుదుగా లభించే పండ్లు కూడా ఉన్నాయి. అలాంటి అరుదైన పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటిదే పాషన్ ఫ్రూట్. దీనినే కృష్ణా పండు అని కూడా అంటారు. ఈ రోజుల్లో దీని ట్రెండ్ ప్రజల్లో బాగా పెరిగింది. ఈ పాషన్ ఫ్రూట్ లోపల గుజ్జు, గింజలతో కూడి ఉంటుంది. దీని తొక్క మాత్రం గట్టిగా చూడటానికి కాస్త మారేడు కాయకు దగ్గరగా ఉంటుంది. ఇది రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. పాషన్ ఫ్రూట్ తినటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం. ఈ పాషన్ ఫ్రూట్‌లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల బ్లడ్ షుగర్, ఊబకాయం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుత రోజుల్లో కివీ, అవకాడో, బ్లూబెర్రీ వంటి అన్యదేశ పండ్ల వినియోగ ధోరణి ప్రజల్లో పెరిగింది. అదేవిధంగా ప్యాషన్ ఫ్రూట్ అంటే కృష్ణా పండుకి కూడా డిమాండ్ పెరిగింది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పాషన్ ఫ్రూట్ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పాషన్ ఫ్రూట్‌లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల బ్లడ్ షుగర్, ఊబకాయం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుత రోజుల్లో కివీ, అవకాడో, బ్లూబెర్రీ వంటి అన్యదేశ పండ్ల వినియోగ ధోరణి ప్రజల్లో పెరిగింది. అదేవిధంగా ప్యాషన్ ఫ్రూట్ అంటే కృష్ణా పండుకి కూడా డిమాండ్ పెరిగింది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పాషన్ ఫ్రూట్ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. డయాబెటిక్ రోగులకు పాషన్ ఫ్రూట్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీని కారణంగా చక్కెర పెరగదు. దీనితో పాటు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ స్థాయిని అదుపులో ఉంచుతుంది. ప్యాషన్ ఫ్రూట్‌లో పొటాషియం, ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది కాకుండా, ఇందులో ఉండే ఫైబర్ మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది . ఇటువంటి సమ్మేళనాలు పాషన్ ఫ్రూట్ విత్తనాలలో లభిస్తాయి. ఇవి సరైన రక్త ప్రసరణను నిర్వహిస్తాయి. ఇందులో ఉండే పిసెటానాల్, స్కిర్పుసిన్ బి అనే సమ్మేళనం గుండె జబ్బుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. రక్త ప్రసరణను సక్రమంగా నిర్వహిస్తుంది. ప్యాషన్ ఫ్రూట్‌లో చాలా యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం ద్వారా, శరీరంలోని జీవక్రియ వేగంగా జరుగుతుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది మరియు బరువును అదుపులో ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. పాషన్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ, సి, బీటా కెరోటిన్ వంటి పోషకాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. దీంతో సీజనల్ వారిగా వచ్చే అనేక వ్యాధుల బారిన పడకుండా ఉండేలా శరీరాన్ని రక్షిస్తుంది.

## డార్క్ చాక్లెట్‌తో ప్రయోజనాలెన్నో..! అవేంటో తెలిస్తే ఎగిరిగంతేస్తారు..



డార్క్ చాక్లెట్.. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఆరోగ్యంతో పాటు అందానికి కూడా డార్క్ చాక్లెట్ మేలు చేస్తుంది. డార్క్ చాక్లెట్ లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. డార్క్ చాక్లెట్లను తింటే మనకు ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.. డార్క్ చాక్లెట్ మన గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ తినడం వల్ల మీ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్‌లో ఉండే అధిక మొత్తంలో మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా మోతాదులో తినడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. ఇది మన మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. డార్క్ చాక్లెట్ కూడా శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ ఇది బరువు తగ్గడానికి అనుకూలంగా ఉంటుంది. డయాబెటీస్ పేషెంట్లకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి. డార్క్ చాక్లెట్ ను తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. అలాగే ఈ చాక్లెట్ గట్ లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే థియో?బ్రోమిన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. ఎన్-ఎసిల్ ఇథనోలమైన్స్ ఫెనిలేథైలమైన్ ఇవన్నీ కూడా డిప్రెషన్ నుంచి ఉపశమనం కలిగిస్తాయి. డార్క్ చాక్లెట్?లో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీర నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. పిల్లల నుంచి పెద్దల వరకు చాక్లెట్స్ అంటే ఇష్టపడతారు. అయితే, డార్క్ చాక్లెట్ లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ చాక్లెట్లను తింటే మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలను కూడా తగ్గించుకోవచ్చునని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# పోలీస్ రాక్షసి.. ఈసారి క్లిక్కయ్యేనా?



తెలుగు సినీ ఇండస్ట్రీలో ఇటీవల కాలంలో అందం ప్లస్ అదృష్టం కలిగిన హీరోయిన్స్ లలో సంయుక్త మీనన్ టాప్ లో ఉందని చెప్పవచ్చు. మొదటి నుంచి కూడా ఆమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద మినిమమ్ హిట్టవుతున్నాయి. ఇక 2023లో సార్ – విరుపాక్ష సినిమాలతో బిగ్ హిట్స్ అందుకున్న ఆమె, ఓ మోస్తరు విజయం సాధించిన డెవిల్ తర్వాత మరింత బిజీగా మారింది.ప్రస్తుతం సంయుక్త చేతిలో అర డజనుకు పైగా ప్రాజెక్టులు ఉన్నాయి. కానీ ఈ లైనప్ లో హీరోయిన్లకు ప్రత్యేకంగా అనిపించే హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా ఒకే చేసి ప్రేక్షకుల్ని మరోసారి ఆశ్చర్యపరిచింది. సంయుక్త మీనన్ నటించనున్న ఈ లేటెస్ట్ మూవీకి ‘రాక్షసి’ అనే టైటిల్‌ను రిజిస్టర్ చేశారని తెలుస్తోంది. ఈ సినిమా ద్వారా ఆమె ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ పాత్ర కోసం ఆమె మేకోవర్, బాడీ లాంగ్వేజ్ పూర్తిగా మారబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలతో పోలిస్తే ఈ రోల్ చాలా వయొలెంట్‌గా, టఫ్‌గా ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఈ పాత్ర ఉంటుందనే నమ్మకంతో మేకర్స్ ముందుకు వెళ్తున్నారు.ఈ సినిమాను రాజేష్ దండా నిర్మిస్తుండగా, యోగి దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాల కోసం తెలుగులో చాలా తక్కువమంది నిర్మాతలు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సినిమాలో సంయుక్త మీనన్ కూడా నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించడం విశేషం. ఈ విషయంలో సంయుక్త ట్రెండ్ సెట్ చేస్తుందనే చెప్పొచ్చు.‘రాక్షసి’ అనే టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉన్నప్పటికీ, టైటిల్ నెగటివ్‌గా అనిపించవచ్చనే సందేహం మేకర్స్‌కు ఉంది. సినిమా కథ పాత్రల తాలూకు జానర్‌ను మరింత అర్థమయ్యేలా మంచి టైటిల్ ఏదైనా దొరికితే ‘రాక్షసి’ టైటిల్‌ను పక్కన పెట్టే అవకాశముందని కూడా మరొక టాక్ వినిపిస్తోంది. లేదంటే ఇదే టైటిల్‌ను ఫిక్స్ చేస్తారని తెలుస్తోంది. టైటిల్ విషయంలో ఇంకా చర్చలు జరుగుతుండటంతో ప్రేక్షకుల్లో ఓ రకమైన క్యూరియాసిటీ నెలకొంది.ఇప్పటి వరకు లక్కీ హీరోయిన్ ట్యాగ్‌తో సంయుక్త ఓ మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది. ఇక ఈ సినిమా పూర్తిగా ఆమె భుజాల మీదే ఉండటంతో మరో రేంజ్ విజయాన్ని అందుకునే అవకాశముంది. ‘రాక్షసి’ టైటిల్ ఎంతవరకు క్లిక్ అవుతుందో తెలియదుగానీ, సంయుక్త పవర్‌ఫుల్ పాత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా కనిపించే అవకాశం ఉంది. మరి ఈసారి అమ్మడి లక్కు ఎంతవరకు క్లిక్కవుతుందో చూడాలి.

# దిల్ రాజు న్యూ రూట్.. గేమ్ ఛేంజర్ కోసం తప్పట్లేదు..



టాలీవుడ్ మెగా ప్రొడ్యూసర్ దిల్ రాజు నుంచి సినిమా వస్తుందంటే ప్రేక్షకులకి ఒక ఎక్స్ పెక్టేషన్స్ ఉంటుంది. కచ్చితంగా బలమైన కంటెంట్ ఉన్న సినిమాలే దిల్ రాజు చేస్తారనే పేరుంది. అలాగే దిల్ రాజు కూడా ప్రమోషన్స్ కోసం అనవసరమైన ఖర్చు చేయకుండా తన బ్రాండ్ ఇమేజ్ నే ఉపయోగిస్తూ ఉంటారు. ప్రేక్షకులు కూడా అతని నుంచి వచ్చే సినిమాలని బాగానే ఆదరిస్తారు. అయితే గత కొంతకాలంలో దిల్ రాజు మెయిన్ ప్రొడక్షన్ నుంచి సరైన సక్సెస్ లు రాలేదు.ఈ సంక్రాంతికి అతని నుంచి రామ్ చరణ్ ‘గేమ్ చేంజర్’, వెంకటేష్ ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. వీటిలో ‘గేమ్ చేంజర్’ మూవీని పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ప్రేక్షకుల ముందుకి తీసుకొని వస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాపై దిల్ రాజు 200o కోట్లకి పైగా పెట్టుబడి పెట్టారు. సినిమాపైన చాలా హోప్స్ పెట్టుకున్నారు. కచ్చితంగా ఈ మూవీ పాన్ ఇండియా రేంజ్ లో తనకి సక్సెస్ ఇస్తుందని నమ్ముతున్నారు.అయితే గతంలో సినిమా ప్రమోషన్స్ కోసం పెద్దగా ఖర్చు పెట్టని దిల్ రాజు ‘గేమ్ చేంజర్’ విషయంలో మాత్రం కాస్తా రూట్ మార్చారు. ఈ సినిమా భారీ కలెక్షన్స్ అందుకోవాలంటే నేషనల్ వైడ్ గా క్రేజ్ కావాలి. ముఖ్యంగా నార్త్ ఇండియన్ ఆడియన్స్ కి ఈ సినిమా కంటెంట్ ని బలంగా తీసుకొని వెళ్ళాలి. అందుకే ప్రమోషన్స్ విషయంలో దిల్ రాజు ఆలోచన మార్చుకున్నారని టాక్ వినిపిస్తోంది. ఈ మూవీ మెగా ప్రీరిలీజ్ ఈవెంట్ డల్లాస్ లో నిర్వహించబోతున్నారు.దీనికోసం మూవీ టీమ్ మొత్తం యూఎస్ వెళ్లబోతోంది. ఈ ఈవెంట్ కోసం దిల్ రాజు భారీగానే ఖర్చు పెడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే ఇండియాలో ఐదు ప్రధాన పట్టణాలలో మెగా ఈవెంట్స్ ని ఏర్పాటు చేయబోతున్నారంట. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఈ ఐదు ఈవెంట్స్ లో పాల్గొని సినిమాని పబ్లిక్ లోకి తీసుకొని వెళ్ళబోతున్నారు. జనవరి మొదటి వారం నుంచి వరుసగా ఈ ఈవెంట్స్ ని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.రిలీజ్ కి ముందు హైదరాబాద్ లో గ్రాండ్ గా మూవీ ప్రమోషనల్ ఈవెంట్ నిర్వహించబోతున్నారు. ఎన్నడూ లేని స్థాయిలో ‘గేమ్ చేంజర్’ ప్రమోషన్స్ కోసం దిల్ రాజు ఖర్చు చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ‘పుష్ప 2’కి మైత్రీ మూవీ మేకర్స్ చేసిన ప్రమోషన్స్ చాలా ప్లస్ అయ్యాయి. ఈ రోజు వరల్డ్ వైడ్ గా భారీ కలెక్షన్స్ వస్తున్నాయంటే నేషనల్ వైడ్ గా నిర్వహించిన ఈవెంట్స్ కూడా ఒక కారణం అనే ప్రచారం నడుస్తోంది. అందుకే ‘గేమ్ చేంజర్’ విషయంలో కూడా ‘పుష్ప 2’ ఫార్ములాని దిల్ రాజు వాడుతున్నట్లు తెలుస్తోంది.

# పిక్‌టాక్ : పట్టు చీరలో పుత్తడి బొమ్మ



సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి పదేళ్లు అవుతున్నా మాళవిక మోహనన్ ఇప్పటి వరకు తెలుగులో ఒక్క సినిమా చేయలేదు. కానీ తెలుగులో మంచి గుర్తింపు దక్కించుకుంది. అందాల ఆరబోత ఫోటోలతో పాటు, డబ్బింగ్ సినిమాల కారణంగా ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించింది అనడంలో సందేహం లేదు. తెలుగులో ఈ అమ్మడు సుదీర్ఘ వెయిటింగ్ తర్వాత ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్ హీరోతో రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆలస్యంగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్నా ఒక మంచి సాలిడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది.సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటాయి. దాదాపుగా 4.4 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మాళవిక మోహనన్ బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ స్థాయిలో అందాల ఆరబోత చేస్తూ అంతకు మించి అన్నట్లు ప్రేక్షకులను అలరిస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి తన స్కిన్ షో చేయకుండా సాంప్రదాయబద్ధమైన ఫోటోలతో ఆకట్టుకుంది.



## గోపికా గీతం (తిరుప్పావై)

### ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం పాశురం – 2

**పాశురం:**

“వైయతు వాజ్విరగుమ్ యు శుద్ధర్ పూడి ముళ్ళైయప్లై
చేయదనో లేలై శిరియ సింగిరి పుట్రుమేల్
మాయన్ మణివన్నన్ నింబాలవన్ చేల్వమ్ తం
పోయ పిరవి యుంతరుక్కు పూం పునల్ కొడుకైనాన్
మాయన్ మణివన్నన్ నింబాలవన్ చేల్వమ్ తం
పోయ పిరవి యుంతరుక్కు పూం పునల్ కొడుకైనాన్”

**వివరణ:**భూలోకంలోని గోకులంలో పుట్టిన భాగ్యవతులారా!మనమందరం కలిసి చేయబోయే వ్రతానికి అనుసరించవలసిన నియమాలు మరియు ఆచరణలను మీరు తెలుసుకోండి. ఇది కేవలం ఒక సాధారణ వ్రతం కాదుబీ ఈ వ్రతం భక్తి, నిష్ఠ మరియు నియమశీలత మీద ఆధారపడి ఉంటుంది. 1. యదుకులోత్తముడైన శ్రీకృష్ణుని పాదారవిందములను మాత్రమే కీర్తించాలి.ఆయనతో మనసులో స్థిరమైన ప్రేమను పెంచుకుంటూ, ఆయన స్మరణలోనే లీనమై ఉండాలి. 2. ఇతర భోగ్య విషయాలను పూర్తిగా మానుకోవాలి.పాలను త్రాగకూడదు. పాలు వంటి సంపదలను ఈ సమయంలో వదిలివేయడం వ్రతానికి నిబద్ధత చూపినట్లవుతుంది.కన్నుల కాటుకను వాడకూడదు. మన కళ్లకు కాటుక పెట్టుకోవడం దేహసౌందర్యం కోసం చేయబడుతుంది. కానీ ఈ వ్రతంలో మనం ఆత్మీయ శుద్ధత పై దృష్టి పెట్టాలి.నేతిని భుజించకూడదు. నేతి వంటి రుచికరమైన పదార్థాలను వదిలి నిరాడంబరమైన జీవనశైలిని పాటించాలి.సిగలో పూలను దాల్చకూడదు. అలంకరణలు, శరీర శృంగారం ఈ సమయంలో మానుకోవాలి. 3. శాస్త్ర విరుద్ధమైన పనులను ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు.ఒకరిపై చాడీలు చెప్పకూడదు. అవ్యక్తమైన మాటలు, నిందలు ఎవరిపైనా వేయరాదు.సన్యాసులు మరియు బ్రహ్మచారులకు సత్పాత్రదానము చేయాలి.దానాలు ఇవ్వడం ద్వారా మనలో ఉన్న దాతృత్వ భావనను పెంపొందించుకుంటాం. 4. ఉజ్జీవనానికి దారి చూపే మార్గాలను తెలుసుకొని, సంతోషంతో ఆచరించాలి.ఈ వ్రతం మనకు ఆధ్యాత్మికమైన పెంపొందింపుకు దారి చూపుతుంది. అందుకే ప్రతి కృత్యం దైవభక్తితో కూడుకొని ఉండాలి. 5. ధనుర్మాస కాలమంతా ఈ విధంగా కొనసాగాలి.ఈ పవిత్రమైన కాలం, మార్గశిర మాసం పూర్తిగా శ్రీకృష్ణుని సేవలో నిమగ్నమై ఉండటానికి ప్రత్యేకమైన అవకాశం అందిస్తుంది.ప్రతి క్షణం ఆత్మిక ప్రయాణానికి సమర్పించుకోవడం మన వ్రతం యొక్క తాత్పర్యం.

**సారాంశం:**ఆండాళ్ ఈ పాశురంలో గోపికలను పిలుస్తూ వ్రతానికి సంబంధించిన నియమాలను వివరించారు. ఆమె చూపిన మార్గం స్వచ్ఛత, భక్తి, సమర్పణ, త్యాగం వంటి గుణాలతో నిండి ఉంది. ఈ పాశురం మనకు దైవ సమీపతకు దారి చూపే ఒక ఆధ్యాత్మిక పథంగా నిలుస్తుంది. దేహభోగాలను వదిలి, పరమాత్మను పూజించి, జీవితం యొక్క ఉజ్వలమైన మార్గాన్ని అనుసరించడం ద్వారానే ఈ వ్రతం పూర్తి అవుతుంది. ఇదియే మన వ్రతము.అది భగవంతుని ఆనందానికి, మన పూర్వ జన్మ పాప విమోచనానికి, జీవనోద్ధరణకు శ్రేష్ఠమైన మార్గము.

**రచయిత - వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## మహా కుంభమేళాలో ప్రవేశం దక్కాలంటే నాగ సన్యాసుల సరికొత్త కండిషన్..





ప్రయాగరాజ్ లోని మహాకుంభ మేళాలో సనాతనయేతరుల ప్రవేశంపై వివాదం నెలకొంది. నాగ సన్యాసులు కుంభమేళాలో భక్తుల ప్రవేశానికి కొత్త మార్గదర్శకాలను జారీ చేశారు. దీని ప్రకారం మహా కుంభ మేళా జాతర సందర్భంగా గంగా నదిలో స్నానమచారించాలంటే నుదుటిపై తిలకం, మణికట్టుకి పవిత్రమైనదారం తప్పనిసరి చేశారు.ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభమేళా మరోసారి వార్తల్లో నిలిచింది. కొత్త సంవత్సరంలో జరగనున్న మహా కుంభమేళా లో సనాతనయేతరుల ప్రవేశాన్ని అఖారా పరిషత్ నిషేధించిన తరువాత, ఇప్పుడు నాగ సన్యాసులు కూడా కొత్త మార్గదర్శకాలను వెల్లడించారు. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. మహా కుంభమేళాలో పాల్గొనే వారు నుదుటిపై తిలకం, మణికట్టుపై కాలవ తప్పనిసరి అని.. సందర్శకుల మహా కుంభమేళా ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఇవి ఉన్నవారికి మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేసింది.హిందూ మతాన్ని భ్రష్టు పట్టించే ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు జునా అఖారాకు చెందిన నాగ సన్యాసి శంకర్ భారతి తెలిపారు. మత స్వచ్ఛతను కాపాడేందుకే ఈ మార్గదర్శకాన్ని అమలు చేశామని చెప్పారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అఖారాస్‌లోని అన్ని ప్రవేశాల వద్ద పోలీసులను మోహరింప జేస్తామని.. తాము చేసిన మార్గదర్శకాలను పాటించేలా చూస్తామని నాగ సన్యాసులు చెప్పారు. ఎవరైనా దోషులుగా తేలితే శిక్ష అనుభవించాల్సిందే నని చెప్పారు.జునా అఖారాకు చెందిన మహిళా సన్యాసి దివ్య గిరి ఈ మార్గదర్శకానికి మద్దతు ఇస్తూ మహిళా సన్యాసుల అఖారాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. అఖారా వెలుపల ఒక మహిళా సాధువును ఉంచుతామని వారు వారి నుదిటిపై తిలకం పెట్టుకున్న తర్వాత మాత్రమే లోపలికి అనుమతించనున్నామని చెప్పారు.భారతీయ సంస్కృతి త్రివేణీ సంగం పవిత్రతను కాపాడేందుకు ఈ చర్య తీసుకున్నట్లు నాగ సన్యాసులు స్పష్టం చేశారు. నాగ సన్యాసిలు తమ అఖారాలు దీనితో సంబంధం ఉన్న సాధువులు మొత్తం జాతర ప్రాంతాన్ని గమనిస్తారని చెప్పారు. సనాతనేతరులు ఎవరైనా మన సంస్కృతితో ఆటలాడినా లేదా జాతర ప్రాంతంలోకి ప్రవేశించినా వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేస్తామని స్పష్టం చేశారు.ఈ సమస్యపై తామే చర్యలు తీసుకోగలమని నాగ సన్యాసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కూడా సనాతనేతరులు మహాకుంభంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్లు అఖారా పరిషత్ ప్రకటించింది. ఇప్పుడు నాగ సన్యాసులు.. అఖారా పరిషత్ ప్రకటనకు మద్దతిచ్చి దాన్ని అమలు చేసే దిశగా గట్టి అడుగులు వేశారు.

# ఎల్ ఎస్ డి జి ఎస్ పై ముగిసిన శిక్షణ తరగతులు

● సహజ వనరులను సద్వినియోగం చేసుకుందాం -ఎంపీపీ ప్రసన్న రాణి





**మైలవరం,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా మందిరంలో గత రెండు రోజుల నుంచి లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డవలప్మెంట్ గోల్స్ పై నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఎంపిడివో పానెం అనురాధ కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ, అవి భవిష్యత్ తరాల వారికి కూడా అందుబాటు లో ఉండేందు కు తగ జాగ్రత్తలను తీసుకోవడం ద్వారా సుస్థిరమైన అభివృద్ధిని సాధించగలుగుతామన్నారు. ఎంపీడీవో అనురాధ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమి తి ఆధ్వర్యంలో 9 సుస్థిరాభివృద్ధి లక్ష్యా లను నిర్దేశించడం జరిగిందన్నారు. వీటిపై ఆమె శిక్షణ తరగతులకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారుల కు అవగాహన కల్పించారు. వివిధ శాఖలకు సంబంధించిన స్థానిక మండల స్థాయి అధికారులు ఎల్ ఎస్ డి జి ఎస్ పై మాట్లాడారు. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి గ్రామం, ఆరోగ్యక రమైన గ్రామం,చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయితీ, నీరు సరిపోయే గ్రామ పంచాయతీ,క్లీన్ అండ్ గ్రీన్ పంచాయితీ, స్వయం సమృద్ధితో కూడిన మౌలిక సదుపాయా లతో పంచాయతీలు, సామాజికంగా న్యాయం సమాజం సురక్షితమైన పంచాయతీ, గుడ్ గవర్నెన్స్ పంచాయితీ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 13 గ్రామ పంచాయతీ సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**నూజివీడు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** నూజివీడు రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి నాగ మురళి ఆధ్వర్యంలో భారీ వాహనాల డ్రైవర్లకు బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ జి నాగ మురళి మాట్లాడుతూ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై భారీ వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. రాత్రి సమయంలో భారీ వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్స్, వాహనాల రద్దీని చూసుకుని వాహనాలు నడపాలన్నారు. ఎక్కువ సమయం వాహనాలు నడపకుండా రాత్రి సమయంలో కాసేపు విశ్రాంతి తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవడంతో పాటు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా రాత్రిపూట వాహనాలు నడిపే డ్రైవర్లు స్టాప్, రిఫ్రెష్ అండ్ గో అనే నినాదంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెస్ట్ హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ డైరెక్టర్ వై జమలయ్య డ్రైవర్లకు సిగ్నల్స్, రోడ్డు సెన్స్, రోడ్లపై ఉన్న మార్కింగ్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అన్నపూర్ణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సాయం అందించడానికి ధనవంతులే కానవసరం లేదు... మంచి మనసుంటే చాలు



**నూజివీడు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మాట్లాడే పెదవుల కన్నా, దానం చేసే చేతులు మిన్న అని సంఘ సేవకురాలు మదర్ థెరీసా చెప్పినట్లు ప్రతి ఒక్కరు పేదవారికి సాయం చేసే దాతృత్వం కలిగి ఉండాలని మానవసార స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పి కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం మానవత సత్యం సేవా సంస్థ ఆధ్వర్యంలో స్నేహ రైడ్స్ లోని అనాధ పిల్లలకు 5000 రూపాయలు విలువైన వేరుశనగ గుళ్ళు, శనగలు, రాగి పిండి, ఆర్గానిక్ బెల్లం, అటుకులు వితరణగా అందించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామానికి చెందిన వలసపల్లి సతీష్, ఆయన సతీమణి గీత అనాధ పిల్లల కోసం పౌష్టికాహారాన్ని అందించడం జరిగిందన్నారు. దాతలు గొప్ప ధనవంతులు కాదని, మంచి మనసున్న మనుషులని కృష్ణ ప్రసాద్ దాతలను అభినందించారు. వారి కుమారుడు విగ్నేష్ పుట్టినరోజు సందర్భంగా స్నేహ రైడ్స్ లోని అనాధ పిల్లలకు వారు పౌష్టికాహారాన్ని వితరణగా అందించడం అభినందనీయమన్నారు. అనాధ పిల్లలకు సాయం అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు నిరుఘ్నంగా కొనసాగించడానికి సహకరిస్తున్న దాచేపల్లి కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# సిమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎంపీపీ



**విస్సన్నపేట,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎంపీపీ పీఎం వనజాక్షి రాజేష్ పాల్గొన్నారు. ఏసుక్రీస్తు జననం గురించి మరపురాని మరువలేని మధురమైన గీతాలతో ఆమె మైమరిపించారు.



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకు లు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ని తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం తాడేపల్లి లో కలిసి ఆశీస్సులు తీసుకుంటున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేములకొండ తిరుపతి రావు

–జి.కొండూరు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :

# జిల్లాలో పౌరుల మిస్సింగ్ డేటాను హౌస్ హోల్డ్ సర్వే ద్వారా సేకరించండి...

● ప్రతి పౌరుని వివరాలు గృహ డేటాబేస్ లో చేర్చండి... ● గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల హాజరును నమోదు చేయాలి... ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.



**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** జిల్లాలో చేపట్టిన హౌస్ హోల్డ్ సర్వేను వారం రోజుల్లో పూర్తి చేసి పౌరుల మిస్సింగ్ డేటాను గృహ డేటాబేస్ లో చేర్చాలని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది హాజరును తప్పక నమోదుచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న హౌస్ హోల్డ్ సర్వే ప్రగతిపై బుధవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుండి మండల అభివృద్ధి అధికారులు గ్రామ వార్డు సచివాలయ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పౌరునికి సంబంధించిన సమగ్ర సమాచారం గృహ డేటాబేస్ లో పొందుపరచేందుకు హౌస్ హోల్డ్ సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. దారిద్యరేఖకు దిగువున ఉన్నవారు సంక్షేమ పథకాల లబ్ది పొందుతున్నవారు డేటాబేస్ లో నమోదుచేయబడ్డారని ఉద్యోగస్తులు వ్యాపార రంగానికి చెందిన వారు దారిద్ర్యరేఖకు పైబడినవారు సంక్షేమ పథకాలు అర్హులంకామనే ఉద్దేశంతో వారి వివరాలను మ్యాప్పింగ్ చేసుకోలేదన్నారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వారి పరిదిలోని ప్రతిఇంటిని సందర్శించి కుటుంబ యజమానితో పాటు సభ్యుల వివరాలను సేకరించి నమోదుకాని వారి డేటాను పొందుపరచాలన్నారు. ప్రతిఇంటికి జియో కో ఆర్డినేటర్ల అవసరం ఉందని పౌరులకు సేవలందించేందుకు జియో టాగింగ్ తప్పనిసరని జిల్లాలో 7,28,383 గృహలకుగాను 6,91,627 గృహలు జియో టాగింగ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన 36,756 జియో టాగింగ్ చేయాలన్నారు. అర్హతకలిగిన లబ్దిదారులకు సామజిక ప్రయోజనాలను అందించేలా వారి ఆధార్ ను బ్యాంకు ఖాతాలతో అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ తప్పనిసరిగా హాజరును నమోదు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారిణి జి. జ్యోతి, జిల్లాకు చెందిన మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# నూజివీడులో ఈ నెల 20వ తేదీన మెగా జాబ్ మేళా

●జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి




**ఏలూరు/నూజివీడు, డిసెంబర్ 18 (వార్తాప్రభ):** నూజివీడులో ఈ నెల 20వ తేదీన నిర్వహించే మెగాజాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు నిచ్చారు. బుధవారం నూజివీడు లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ డిసెంబరు 20 తేదీన ట్రిబుల్ ఐ, టి, ఐ, కళాశాలలో ప్రభుత్వం నిర్వహించే మెగా జాబ్ మేళాను నియోజకవర్గములోని ప్రతీ ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ప్రముఖ బహుళ జాతి కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ జాబ్ మేళా కు 10 వ తరగతి, ఐ, టి, ఐ, డిప్లొమా, డిగ్రీ,ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు అందరూ పాల్గొని వారి జీవితానికి బంగారు భవిషత్ కు, బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేలాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ మెగా మేళాను రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డవలప్మెంట్,మరియు మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారు సూపర్ 6 లో భాగంగా రానున్న 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగ కల్పనలో భాగంగా ఈ మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయాలన్నారు. మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ట్రిబుల్ ఐ,టి, సిబ్బంది ఇటు నాయకులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మెగా జాబ్ మేళకు వచ్చే విద్యార్థులకు త్రాగునీరు, మెడికల్ క్యాంప్, శానిటేషన్ ,మరియు ఇతర సదుపాయాలు పక్కాగా చేపట్టాలని ఎటువంటి సమస్యలకు తావు లేకుండా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు.

# కాకినాడలో జలకన్య ఎగ్జిబిషన్ ప్రారంభం





**కాకినాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కాకినాడలోని మెక్లారిన్ గ్రౌండ్లో శ్రీదుర్గా ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం ఈ ఎగ్జిబిషన్ను పారిశ్రామికవేత్త గ్రంధి బాబ్జి ప్రారంభించారు. అండర్ వాటర్ టన్నెల్, జలకన్య వంటివి ఆకర్షణగా నిలిచాయి. ఎగ్జిబిషన్ గేటు సొర్ర చేప ఆకారంలో వెళ్లేందుకు మార్గంగా ఏర్పాటు చేశారు.సొర చేప నోటిలోనికి వెళ్తున్నట్లుగా ఆహ్లాదంగా అరుదైన రీతిలో దీనిని డిజైన్ చేశారు.కాకినాడ నగర పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎగ్జిబిషన్ ను తిలకించాలని బాబ్జి కోరారు. ఈ కార్యక్రమంలో కౌడ మాజీ డైరెక్టర్ గట్టి సత్యనారాయణ నాయకులు బచ్చు శేఖర్,బొబ్బిలి గోవిందు, చింత కామేష్,నేమాని సత్యనారాయణ, దవులూరు భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్




**కాకినాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. చిన్న వయసు ఎంపీగా, కాకినాడ జిల్లా అభివృద్ధిపై తనదైన మార్క్ చూపిస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఇటీవల న్యూయార్క్ లో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్న తొలి ఎంపీగా చరిత్ర సృష్టించగా తాజాగా ప్రతిష్టాత్మక భారత్ గౌరవ్ అవార్డును అందుకున్నారు. పిన్న వయసులోనే వ్యాపారవేత్తగా రాణించి ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సేవల ను గుర్తించిన భారత్ గౌరవ్ అవార్డు ఫౌండేషన్ నిర్వాహకులు భారత్ గౌరవ్ అవార్డును అందజేశారు. బుధవారం న్యూఢిల్లీలో ఒక ప్రైవేట్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేతుల మీదుగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో 5 మంది ఎంపీలకు ఈ అవార్డును ప్రధానం చేయగా అందులో కాకినాడ ఎంపీ కి స్థానం దక్కడం గమనార్హం. ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత్ గౌరవ్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. వ్యాపారవేత్తగా రాణిస్తున్న తనను గుర్తించి రాజకీయంగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు,కార్యకర్తలు ఘనంగా అభినందించారు.





శ్రీ పొట్టి శ్రీరాములు వారి వర్ధంతి సందర్భంగా కాకినాడ సూర్య కళా మందిరం, అమలాపురం లోనూ జరిగిన సినీ సంగీత విభావరులకు విచ్చేసిన ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసురావు ఆర్కెస్ట్రా లో గానం చేసిన కరక రాజుబాబు ను ప్రేక్షకుల సమక్షంలో ప్రత్యేకంగా అభినందిస్తున్న చిత్రాలు

–కాకినాడ, డిసెంబర్ 18 (వార్తాప్రభ) :

# చిన నందిగామ గ్రామ రెవిన్యూ సదస్సు లో 24 అర్జీలు స్వీకరణ



**జి.కొండూరు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మండలంలోని చిన నందిగామ గ్రామ పంచాయితీ ఆవరణ లో బుధవారం నిర్వహించిన గ్రామ రెవిన్యూ సదస్సులో రైతుల నుంచి వివిధ భూ సమస్యలకు సంబందించి 24 అర్జీలు స్వీకరించినట్లు తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సదస్సు కు అటవీ శాఖ, దేవాదాయ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ఆర్ఐ వి.గోపి,గ్రామ సర్పంచ్ దనేకుల శ్రీకాంత్ గ్రామ పెద్దలు,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మన్నం వెంకటరావు, పెద్ద చెరువు అధ్యక్షులు ఉప్పు వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు వల్లూరు వెంకట రావు,మరల చెరువు అధ్యక్షులు వల్లూరు రామ సురేష్,ఉపాధ్యక్షులు కోయ పాపారావు,విఆర్ఓ శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

# పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవా సంస్థచే విద్యార్థులకు బహుమతులు అందజేత..



**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక ఆంధ్ర నలంద పాఠశాలలో పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యాన విద్యార్థులకు సంస్థ నిర్వాహకురాలు పుట్టి నాగలక్ష్మీ ఆధ్వర్యాన బహుమతులు పంపిణీ చేశారు. ఇటీవల భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న కళాఉత్సవంలో జాతీయ పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు బాలరంగ్‌లో థింసా నృత్యోత్సవంలో రాష్ట్రస్థాయిలో జాతీయ బహుమతి పొందిన ఆంధ్ర నలంద పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉపవి ద్యాశాఖాధికారి పద్మారాణి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. విద్యా ర్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిపిబి సెక్రటరీ షేక్ జాన్ సాహెబ్, న్యాయవాది కెకెపి రాజ్యలక్ష్మీ, హెచ్ఎం. పి.లక్ష్మీప్రసవంతి, పాఠశాల ఉపాధ్యాయులు పివివి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే నర్సింగ్ విద్యార్థికి ఆర్థిక సహకారం



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మానవతా కార్యాలయంలో అప్పన వీడు వాస్తవ్యులు మహమ్మద్ రఫీ కుమార్తె యాస్మిన్ పిడుగురాళ్లలో ఫస్ట్ బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న విద్యార్థినికి 7500 ఫీజు నిమిత్తం ఆర్థిక సహకారం అందించడమైనది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అధ్యక్షులు గూడపాటి జయ రామచంద్రరావు కార్యదర్శి బాగోలు గణేష్ ట్రెజరర్ శ్రీమతి ఘంటా ఇందిరా దేవి కన్వీనర్ సత్యనారాయణ డైరెక్టర్లు సూర్యనారాయణ, రామచంద్రరావు, సుబ్బారావు, సుబ్బాచారి, కార్యవర్గ సభ్యులు శ్రీరామమూర్తి, నరసింహారావు పాల్గొన్నారు.

# సినీ ఫక్కీలో...గోల్డ్ షాపులో తుపాకీతో బెదిరించి ఆభరణాల చోరీ..





**కాకినాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కాకినాడలో పట్టపగలు ఒక దొంగ తుపాకీతో హల్‌చల్ చేసి బంగారం షోరూమ్‌లోకి చొరబడి ఉద్యోగిని బెదిరించి ఆభరణాలు దోచుకెళ్లిన వైనం..!!.సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఏటివార రోడ్డులోని అటవీశాఖ కార్యాలయం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని,అతడి వద్ద నుంచి తుపాకీతో పాటు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుని వద్ద డమ్మీ తుపాకిగా గుర్తించి స్వాధీనం చేసుకుని వన్ టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఆయుష్ లో ఎంపికైన మెడికల్ ఆఫీసర్ల ధృవపత్రాల పరిశీలన

**విజయవాడ, డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ఆయుష్ డిపార్ట్ మెంట్ లో ఏ.పి.పి ఎస్.సీ ద్వారా మెడికల్ ఆఫీసర్ (ఆయుర్వేద, హోమియోపతి) పోస్టులకు సెలక్ట్ అయిన అభ్యర్థులకు ఈ నెల 30, 31 తేదీల్లో ధృవపత్రాల పరిశీలన జరుగుతుందని ఉపసంచాలకులు జె. ధనుంజయరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 30 ఉదయం 10 గంటలకు, హోమియోపతి మెడికల్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 31న ఉదయం 10 గంటలకు విజయవాడలోని గొల్లపూడి లోని ఆయుష్ డిపార్ట్ మెంట్ హెడ్ ఆఫీస్ నందు హాజరుకావాల్సిందిగా కోరారు. అర్హత పొందిన అభ్యర్థులు ధృవపత్రాల పరిశీలనకు తప్పనిసరిగా హజరై తగిన పత్రాలను సమర్పించవలసిందిగా కోరారు. అలాగే ప్రిఫరెన్షియల్ కేటగిరికి వచ్చిన వారు G.O.Ms.No. 142, HM&FW, dt%: 04/07/2009 అనుసరించి తగిన పత్రాలను కూడా అదే రోజు సమర్పించాల్సి ఉంటుందని ఉప సంచాలకులు జె. ధనుంజయరావు తెలిపారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారంలో బాధ్యతారాహిత్యాని సహించం..

● ఆలోచన ధోరణిని మార్చుకొని అంకితభావాన్ని ఆచరణలో పెట్టండి.. ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సుల ద్వారా భూ వివాదాలు సమస్యలను పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల లోను సహించబోనని అధికారులు సిబ్బంది ఆలోచన ధోరణిలను మార్చుకొని అంకితభావాన్ని ఆచరణాలలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రెవిన్యూ సదస్సుల ద్వారా చేపట్టిన అర్జీల పరిష్కారంపై బుధవారం కలెక్టర్ లక్ష్మీశ, రెవిన్యూ డివిజనల్ అధికారులు మండల తహాశీల్దార్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో రెవిన్యూ సమస్యల పరిష్కారంపై తహాశీల్దార్లు చేపట్టిన చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమ-స్యల పరిష్కారంపై నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని ప్రతి అర్జిపై శ్రద్ద పెట్టండని హెచ్చరించారు. తహాశీల్దార్లు, ఆర్డీవోలు అర్జీలను వీలున్నంతవరకు పరిష్కారించాలని పరిష్కారం వారి పరిధిలో లేకుంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యల పరిష్కారంలో తప్పిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకూ, కోర్టుకేసులకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే పరిష్కరించిన సమస్యలను కూడా ప్రజలకు వివరించి, ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పునఃపరిశీలన చేయడం జరుగుతుందన్నారు. నిర్దేశ షెడ్యూల్ ప్రకారం తహాశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధితో పాటు అవసరం మేరకు అటవీ, దేవాదాయ శాఖల అధికారులు సదస్సులకు హాజరై సవిరించిన అర్జీలకు సమస్యలను సాధ్యమైనంతవరకు అదేరోజు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సదస్సులను అత్యంత పకడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తెచ్చేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జూమ్ కాన్ఫరెన్స్ లో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణ, జిల్లాకు చెందిన మండల తహాశీల్దార్లు, ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రాము

● నూతన డిస్ట్రిబ్యూటరీ కమిటీలను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

● ఎమ్మెల్యే రాము నాయకత్వంలో రైతాంగ అభ్యున్నతికి నిబద్ధతతో పని చేస్తాం :డి.సి చైర్మన్లు..



**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి సంఘాలను పటిష్ట పరచి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లను స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం అభినందించారు. ఈ సందర్భంగా శాలువాలతో వారిని సత్కరించారు. రైతులందరినీ సమన్వయం చేసుకుంటూ.. వ్యవస్థీకృత సాగుతో రైతాంగానికి మంచి చేసేలా కమిటీలు పనిచేయాలని డి.సి.చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం ఆర్బికేల పేరుతో రైతాంగాన్ని మోసం చేయడం తప్ప వారి కోసం చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. కనీసం ధాన్యం సంచులను కూడా ఏర్పాటు చేయలేని దారుణ పరిస్థితిలు నాటి ప్రభుత్వంలో నెలకొని ఉండేవని మండిపడ్డారు. అప్పటి వైకాపా ప్రభుత్వం సహకరించకపోయిన ఎన్నో ప్రయాసలకోర్చి ధాన్యం అమ్మితే రైతు ఖాతాలో నగదు జమ అయ్యేసరికి నెలలు గడిచిపోయేవని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుందన్నారు. కాలువల్లో కూడికలు తీయడం మొదలుకొని ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో గంటల వ్యవధిలో నగదు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకుడు చాట్రగడ్డ రవి, జనసేన పార్టీ జిల్లా నాయకులు పేర్ని జగన్, పెదపారుపూడి మండలం పాములపాడు డి.సీ చైర్మన్ యార్లగడ్డ రవి, వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు, నందివాడ మండలం పోలుకొండ డి.సి చైర్మన్ బొమ్మన బోయిన ఏసుబాబు, వైస్ చైర్మన్ నంబూరి రాకేష్, రుద్రపాక చైర్మన్ పాలడుగు నానారావు, వైస్ చైర్మన్ శ్రీమన్నారాయణ, గుడివాడ రూరల్ మండల డి.సి చైర్మన్ నూతక్కి కుటుంబరావు, వల్లభనేని వెంకటరత్నం, గుడ్లవల్లేరు మండలం కౌతవరం డి.సీ చైర్మన్ మల్లి పెద్ది సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ పరసా పోతురాజు, గుడ్లవల్లేరు చైర్మన్ పాలేటి నాగ ఆంజనేయులు, వైస్ చైర్మన్ వీరమాచనేని జయరాం, పలువురు కూటమి నాయకులు, నీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎస్‌డిజీస్ అంశం.. పై ముగిసిన మండల పరిషత్ లో శిక్షణా తరగతులు







**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయమునందు లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎల్ఎస్‌డిజీ'స్) సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అంశంపై మండలంలోని వివిధ మండల స్థాయి అధికారులకు, గ్రామ సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1-6), సచివాలయ సిబ్బందికి మండల స్థాయిలో 17 మరియు 18వ తేదీలలో రెండు రోజులు శిక్షణా తరగతులను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పంచాయతీ అభివృద్ధి సూచిక, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్, జి. పి. డి .పి ఆక్టివిటీస్ గురించి, 9 థీమ్స్ పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కలిగిన, ఆరోగ్యవంతమైన, బాలహిత, సమృద్ధిగా నీరు కలిగిన, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయములు, సామాజిక న్యాయము మరియు భద్రత, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామము తదితర అంశములపై శిక్షణ ఇవ్వడం జరిగింది. డివిజినల్ డెవెలప్మెంట్ అధికారి వి. సుజాత హాజరై ఎల్ఎస్‌డిజీ'స్ ప్రాముఖ్యతను ఈ రోజు ముగింపు ట్రైనింగ్ లో వివరించారు. గ్రామ పంచాయతీ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అంశంపై శిక్షణా తరగతులను నిర్వహించారు. సదరు కార్యక్రమము నకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వై. విష్ణు ప్రసాద్ మరియు విస్తర్ణాధికారి జి. శ్రీనివాసరావు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండలములోని సచివాలయ సిబ్బంది మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కిషోర వికాసం శిక్షణ తరగతులు




**కంకిపాడు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మండల కేంద్రం కంకిపాడులో మండల పరిషత్ కార్యాలయం వద్ద కిషోర వికాసం మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా ఐసీ డి ఎస్ నోడల్ ఆఫీసర్ పి. భానుమతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు యుక్త వయస్సులో వచ్చే సమస్య ల పై అవగాహన కల్పించాలని, పాఠశాల కు క్రమం తప్పకుండ చూడాలని, బాల్య వివాహల నిర్మూలనకు చర్యలు చేపట్టి బాల్య వివాహాలు జరగకుండా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా చిల్డ్రన్స్ ప్రొటాక్షన్ అధికార ప్రతినిధి మాట్లాడుతు బాల బాలికల కు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నా చట్టాల పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సి డి పి ఒ కే బి. సుకన్య, సూపర్వైజర్ అన్నామని, మండల విద్య శాఖ అధికారి, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారం లో కంకిపాడు పోలీస్ స్టేషన్ కి మొదటి స్థానం

ఎస్సై సందీప్ ని అభినందించిన డీజీ పీ, ఎస్పి



**కంకిపాడు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కంకిపాడు పోలీస్ స్టేషన్ కేసులు పరిష్కారం జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు డిజెపి ద్వారకా తిరుమలరావు, ఎస్పీ గంగాధర్ రావు ఎస్. ఐ సందీప్ ను అభినందించారు. జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం చెయ్యటం లో రాష్ట్రంలో కృష్ణా జిల్లాకు 3 వ స్థానం రాగా, కంకిపాడు మండల పోలీస్ స్టేషన్ మొదటి స్థానం లో నిలిచింది. ఎంతో సమయ-స్ఫూర్తి తో, సిబ్బంది సహాయ సహకారంతో కేసుల పరిష్కారం చేసి కంకిపాడు స్టేషన్ ను మొదటి స్థానంలో నిలిపినందుకు ఎస్. ఐ సందీప్ ను, డీజీపీ, ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ కేసులు పరిష్కారంలో సహకరించిన సి.ఐమురళీకృష్ణ మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.




# రూ. 30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి

● నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెరిగేలా నాణ్యమైన దిగుబడికి రైతులు కృషి చేయాలి

● రైతులు మామిడి నాణ్యత పెంచితే ఎయిర్ కార్గో సేవలు కూడా అందుబాటులోకి తెస్తాం-రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు/ నూజివీడు, డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** నూజివీడు మామిడి కి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డులో మామిడి మార్కెట్ సౌకర్యాల ఏర్పాటుపై రైతులు, వ్యాపారస్తులు , అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంట కు రైతులు కృషి చేయాలనీ మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసరమైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యానవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూలమైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు. మామిడి రైతుల ఆర్థికాభివృద్ధికి, పంటకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తానని, నాణ్యమైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన "ఎయిర్ కార్గో" సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకమునకు పర్యావరణ అనుమతులు రావలసి ఉందని, వాటిని సాధించి త్వరలోనే ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను, ఫుడ్ పార్క్ ను నూజివీడు ప్రాంతంలో ఏర్పాటుచేసి, నూజివీడు ప్రాంతానికి బంగారు భవిష్యత్తును అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ప్రతీ ఇంటిలోనూ ఒక పారిశ్రామికవేత్తను రూపొందించేలా నూతర పారిశ్రామిక విధానాన్ని తీసుకువస్తామన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ వేసవి వస్తుందంటే నూజివీడు మామిడి ఎప్పుడు వస్తుందా ప్రజలందరూ ఎదురుచూస్తూ ఉంటారని, నూజివీడు మామిడి కి క్రేజ్ అటువంటిదన్నారు. అటువంటి నూజివీడు మామిడి పంట నాణ్యతలో ఇటీవల కొంత తగ్గుదల వస్తున్నదన్నారు. నూజివీడు మామిడి పంటలో కార్బన్, రసాయనిక ఎరువుల వినియోగాన్ని నివారించి నాణ్యతను పెంచేలా రైతులలో అవగాహన పెంచుతామన్నారు. నూజివీడు మామిడి రైతుల కోసం మార్కెట్ యార్డులో 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్యావేణి, ఈఈ శ్రీనివాసరావు, నూజివీడు ఆర్డీఓ ఎం. వాణి , ఉద్యానవన శాఖ అదనపు డైరెక్టర్ హరనాధరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సీతామహాలక్ష్మీ, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, వ్యాపారాలు మార్కెట్ యార్డు లో మామిడి రైతులకు కల్పించిన సౌకర్యాలపై హర్షం వ్యక్తం చేశారు.



# "కంచు పతక విజేత" గా ఎన్.టి.ఆర్. స్టేడియం బాడీబిల్డర్



**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ఈనెల 16వ తేదీన ఎన్టీఆర్‌జిల్లా, విజయవాడ నగరంలో న్యూ రాజ రాజేశ్వరి పేట నందు "ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలు" నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంకు చెందిన బాడీ బిల్డర్ నత్త నితీష్ కుమార్ 75 కేజీల శరీర బరువు విభాగంలో "కంచు పతకం" సాధించినాడు. ఎన్.టి.ఆర్. స్టేడియం జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వర రావు శిక్షణలో ఈ క్రీడాకారుడు విజయాన్ని సాధించినాడు. ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు మరియు సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ లు విజయం సాధించిన క్రీడాకారుడుని మరియు శిక్షణ ఇచ్చిన కోచ్ లను అభినందించినారు.

# సీనియర్ పెన్షనర్లను సత్కరించిన విశ్రాంత అధ్యాపక బృందం..



**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** బుధవారం పెన్షనర్స్ డే ఈ సందర్భంగా గుడివాడ విశ్రాంత అధ్యాపక బృందం సీనియర్ పెన్షనర్ లను ఘనంగా సత్కరించుకున్నారు. అక్కినేని కళాశాలలో పాలిటిక్స్ డిపార్టమెంట్ లో దీర్ఘ కాలం పనిచేసి రిటైరైన యం హనుమంతరావు, అబ్దుల్ షకూర్, కె.సి. గాంధీ బాబు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకుల బృందం అధ్యక్షులు డా. సి. సూర్యచంద్రరావు, సెక్రెటరీ డా. కొడాలి సోమ సుందరరావు, మాగంటి వీరభద్రరావు, లక్ష్మీపతి, సి.వి.యస్ ప్రసాదరావు, కెయస్ఆర్ ఆంజనేయులు, పరంధామరావు, డా. ఇ. మురళీకృష్ణ, హరి ప్రసాద్, పి. విమల, డా. ప్రసాదరెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# 20న జరిగే ధర్నాను జయప్రదం చేయండి..




**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని ప్రభుత్వం కొనసాగించాలని కోరుతూ.. 20వ తారీకున మచిలీపట్నంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సీఐటియు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన 12, 14 మెమో రద్దు చేయాలనీ, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లైములు వెంటనే ఇవ్వాలనీ అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని కొనసాగించాలని కోరుతూ.. యూనియన్ నాయకులు తాపీ వర్కర్లు కూలీలు, కార్పెంటర్స్ వర్కర్స్, ప్లంబర్ సెంట్రింగ్, రాడ్ బిల్డింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిషన్ ఇతర కార్మికులు పాల్గొని మచిలీపట్నం కలెక్టర్ ఆఫీస్ దగ్గర 20వ తారీకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గుడివాడ పట్టణ కార్యదర్శి రేపాని కొండ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు..



**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** సంకష్ట హర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని.. గుడివాడ -మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో బుధవారం ఉదయం శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ హెూమ పూజల్లో 107 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. పూజల అనంతరం హెూమగుండంలో దేవస్థాన కమిటీ సభ్యులు మరియు భక్తులు పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తెలియజేశారు. ఈ హెూమ పూజల్లో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు), కమిటీ సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు, లోయ వాసు, విక్రుతి పోతురాజు, వీరమాచినేని శైలజ, శలంకాయల లీలాకుమారి, సుశీల.. అర్చక బృందం మరియు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రేషన్ డీలర్ షిప్ దరఖాస్తుదారుల.. వ్రాత పరీక్షలు



**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక రాజేంద్రనగర్లోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రాంగణంలో గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన రేషన్ డీలర్ షిప్ దరఖాస్తుదారుల వ్రాత పరీక్షలు బుధవారం మధ్యాహ్నంతో ముగిశాయి. ఈ క్రమంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వ్రాత పరీక్షలు నిర్వహించారు. ఉదయం పరీక్షా కేంద్రాన్ని గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రమణ్యం పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలోని 49 ఖాళీలకు 88మంది దరఖాస్తులు చేసుకున్నారని ఈ సందర్భంగా ఆర్డీఓ బాలసుబ్రమణ్యం తెలియజేశారు. వారిలో తొమ్మిది మంది అనర్హులుగా తిరస్కరించామన్నారు. మిగిలిన 79 మంది దరఖాస్తుదారులకు నేడు నిర్వహించిన పరీక్షల్లో 78 మంది హాజరైనట్లు ఆర్డీఓ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే రాత పరీక్షలు జరిగాయని ఆర్డీవో బాలసుబ్రమణ్యం చెప్పారు. పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో కార్యాలయ ఏ.వో. బాలాజీ, గుడివాడ ఆర్.ఐ. నాగబాబు, పలువురు రెవెన్యూ అధికారులు పర్యవేక్షించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188